www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

మంగళవారం
16 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి  సంచిక :9  సంపుటి : 1  పేజీలు : 8  వెల : రూ. 5/-

## జియో బ్లాక్‌రాక్ తొలి ఫండ్..

జియోబ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ తొలి యాక్టివ్ ఈక్విటీ ఫండ్ 'జియోబ్లాక్‌రాక్ ఫ్లెక్సీక్యాప్ ఫండ్' న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) ఈ నెల 23న ప్రారంభం కానుంది. "ఇది మాకు తొలి యాక్టివ్ ఫండ్ అవుతుంది. మరో మూడు నాలుగు యాక్టివ్ ఈక్విటీ ఫండ్స్ కూడా త్వరలో రానున్నాయి. ఈటీఎఫ్‌లను సైతం తీసుకొస్తాం"అని జియోబ్లాక్‌రాక్ ఏఎంసీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ రిషి కోహ్లీ ప్రకటించారు. అంతర్జాతీయంగా నిరూపితమైన ఎస్ఏఈ ప్లాట్‌ఫామ్‌పై దీన్ని నిర్మించామని, 400 సంకేతాల ఆధారంగా, టెక్నాలజీ సాయంతో పెట్టుబడులు పెట్టనున్నట్లు, దీనివల్ల వ్యక్తుల ప్రమేయానికి సంబంధించి రిస్క్ తగ్గుతుందని జియోబ్లాక్‌రాక్ తెలిపింది. నష్టాల రిస్క్‌ను పరిమితం చేయడం, స్థిరమైన రాబడిని తెచ్చిపెట్టడం జియోబ్లాక్‌రాక్ ఫ్లెక్సీక్యాప్ ఫండ్ లక్ష్యమని పేర్కొంది.

### ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల

## బంద్‌కు భాజపా మద్దతు: రామచందర్‌రావు



హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ప్రైవేటు కళాశాలల యాజమాన్యా లు చేపట్టిన బంద్‌కు మద్దతు తెలుపుతున్నామని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ప్రైవేటు కళాశాలలకు ఉందని చెప్పారు. విద్యావ్యవస్థను గత ప్రభుత్వం చెడగొట్టిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వమైనా యాజమాన్యాలతో చర్చించి వారికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులు నష్టపోతున్నా రన్నారు. విద్యపై ప్రభుత్వ వైఖరిని భాజపా తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు.



## కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ మార్కెట్

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో ప్రభుత్వ అలసత్వాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ ప్రభుత్వ నిర్వాకంతో 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- రేవంత్ పాలనలో హైదరాబాద్‌లో పెరిగిన క్రైమ్ రేట్
- జూబ్లీహిల్స్ నుంచే కేసీఆర్ జైత్రయాత్ర మొదలవ్వాలి
- జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

# నవంబర్‌లో లోకల్ ఎన్నికలు

- జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు
- అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబర్ ప్రారంభంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను షెడ్యూల్
- గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించడానికి గతంలో నిర్ణయించిన సెప్టెంబర్ 30 గడువును పొడిగించాలని కోరుతూ ప్రభుత్వం వచ్చే వారం హైకోర్టును ఆశ్రయించడానికి ప్రయత్నాలు




హైదరాబాద్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయని అందరూ భావిస్తున్నా రు. భారత ఎన్నికల సంఘం బీహార్ రాష్ట్ర ఎన్నికలతో పాటు అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబర్ ప్రారంభంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను షెడ్యూల్ చేస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. దీంతో నవంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంది గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించడానికి గతంలో - మిగతా3లో

### దేశంలోని చొరబాటుదారులను

## వెనక్కి పంపుతాం

- రాష్ట్రీయ జనతా దళ్ కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ ఐడెంటిటీని ప్రమాదంలో పడేస్తున్నాయి
- ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైంది
- బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేకున్నాయి
- సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారు



## అమెరికా చెప్పినట్టు చేస్తే ప్రతిచర్యలు తప్పవు.. చైనా స్ట్రాంగ్ వార్నింగ్



## త్వరలో ట్రేడ్‌డీల్ కుదరనుందా?

- భారత్‌కు రానున్న అమెరికా ప్రతినిధి
- భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో అనిశ్చితి నెలకొన్న సంగతి తెలిసిందే
- అయితే ఇప్పుడు వాటిలో కదలిక రానున్నట్లు కనిపిస్తోంది.
- రష్యాతో భారత్ కొనసాగిస్తున్న విధానాలపై ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పదే పదే నోరుపారేసుకుంటున్న సంగతి తెలిసిందే.

## హిందూమతంలో సమానత్వం ఉంటే వేరే మతంలోకి ఎందుకు మారుతారు?

- కర్ణాటక సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు
- హిందూ మతంలో సమానత్వం ఉంటే మరో మతంలోకి మారడమనేది ఉండదు
- ప్రజలను మతం మారమని ఏ రాజకీయ పార్టీ కోరదని, అయినప్పటికీ మతమార్పిడులు జరుగుతున్నాయి



# టెండర్స్ పిలవండి



- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని
- ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశం
- ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలి
- గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలి
- వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ అధికారం సర్పంచ్‌లకే అప్పగించాలి

హైదరాబాద్

వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించా లని మార్గనిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాం డ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశం చేశారు. వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ అధికారం సర్పంచ్‌లకే అప్పగించాలని.. ఎంపీడీఓ స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, అలాగే ప్రతి పోల్ సర్వే చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. ఈ సమావేశానికి - మిగతా3లో



### చట్టవిరుద్ధంగా ఉంటే..

## 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తాం

- ఈసీకి 'సుప్రీం' హెచ్చరిక
- రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నాం
- ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేం
- అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తాం

### కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే

## కాలేజీలు మూత

- కేసీఆర్‌కు, మీకు తేడా ఏముంది?
- ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లని చంకలు గుద్దుకున్నారు కదా?
- మీ నిర్వాకంవల్లే 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైన కన్పిస్తలేదా?
- ఆనాడు చెక్కులిచ్చి బౌన్స్ చేసి ప్రజలను పిచ్చోళ్లను చేశారు
- మీరు టోకెన్ల మీద టోకెన్లు ఇస్తూ మోసం చేస్తున్నారే తప్ప పైసలియ్యడం లేదు
- మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీలకు వేల కోట్లు ఖర్చు పెడతారు
- పేద విద్యార్థుల కోసం 8 వేల కోట్లు ఖర్చు చేయలేరా
- తుపాకీ ఆర్మీ, పోలీసుల చేతుల్లోనే ఉండాల్సిందే
- తుపాకీ చేతపట్టి చర్చలు జరపాలంటే భయపడే పిరికి ప్రభుత్వం మోదీది కాదు
- వచ్చే మార్చి నాటికి మావోయిస్టులను నిర్మూలించి తీరుతాం
- యూరియాపై రైతుల గోస ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే
- ప్రణాళిక లేకుండా చేయడంవల్లే ఈ దుస్థితి
- బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా చేష్టలుడిగి చూస్తున్నారు
- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- జాతీయ జెండా ఎగరనీయబోమని, ఎన్నికలే జరపనీయబోం

హైదరాబాద్

ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లం తామేనని సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూతపడి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు కనబడటం లేదా? రాష్ట్ర బడ్జెట్ లో నుండి రూ.8 వేల - మిగతా3లో



# పెన్షన్ పెంపుకై తహశీల్దార్ ముట్టడి

**సామాన్యుడి అస్త్రం 15 వైరా :** ఈరోజు జులురుపాడు మండలంలో చేయూత ఫెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయ ముట్టడీ మండల నాయకులు దెబ్బెందుల సాయికుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు చెంగల గురునాథం ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000,వికలాంగులకు 4000 నుండి 6000 లకు ఫెన్షన్ లు పెంచుతామని మోసం చేసి ఈరోజు ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు పెన్షన్ పెంచకపోవడం సిగ్గు చేటు అన్నారు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా 2 నెలల నుండి రాష్ట్రంలో ఫెన్షన్ ల పై పెద్ద యుద్ధం జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు,



ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షం, బాలు, గార్లపాటి కృష్ణ, మరియు చేయూత పెన్షన్ దారులు మరియు సృజన్, వెంకట్, వికాస్, బద్రి, శివకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు,

# సర్టిఫికెట్ ఒరిజినల్ సరే? నిజా నిర్ధారణ ఎందుకు చెయ్యలేరు


**యూనివర్సిటీలోనే లిస్టులో ఎన్రోల్మెంట్ కానప్పుడు సర్టిఫికెట్ ఇచ్చింది ఎవరు?**

**నకిలీ సర్టిఫికెట్ల ముఠాను గుర్తించడంలో వెనకడుగు వేస్తున్న ప్రభుత్వ అధికారులు**

**ఆర్టిఐ సమాచారం సరైనది కాదు జిమెయిల్ సమాచారం సరైనది: మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఇద్దరు లెక్చరర్లు**

**నిజ నిర్ధరణ చేయడంలో జాప్యం చేస్తే ఉద్యమాలు చేస్తామంటూ ఆదివాసీ సంఘాల హెచ్చరిక**





**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** ఏజెన్సీ ప్రాంతమైన పినపాక హెడ్ కోటర్ మణుగూరు పట్టణంలో నకిలీ సర్టిఫికెట్ల కలకలం ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. డిగ్రీ కాలేజ్ నియామకాల్లో అవకతవకలు జరిగినాయి అంటూ అనుమానించిన ఆదివాసి సంఘాలు. సంబంధిత విద్యాశాఖ అండ్ పోలీస్ అధికారులను కలిసి నిజనిర్ధారణ కోరినట్లు తెలిసింది. అయితే తమ తప్పును దాచి పెట్టేందుకు ప్రయత్నించిన అధికారులు సర్టిఫికెట్ ఒరిజినల్ అంటూ వాగ్వాదానికి దిగడమే కాక నిజనిర్ధారణ చేయడానికి విద్యాశాఖ అధికారులు పోలీసులు కాలయాపన చేస్తూ వెనుకడుగు వేసినట్లు ఆదివాసి జేఏసీ సంఘాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. బెనారస్ హిందూ యూనివర్సిటీ ఇచ్చిన సమాధానం ఆధారంగా కదిలిన ఆదివాసి సంఘాలు సమాచార హక్కు చట్టం 2005 ఆర్టిఏ యాక్ట్ ను పరిగణలోకి తీసుకోవడంలో విద్యాశాఖ, పోలీస్ శాఖ పూర్తిగా విఫలం అయినట్లు ఆదివాసి జేఏసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. పరువు భంగం కలిగిస్తే సహించేది లేదంటూ ఆదివాసులపై అధికారుల బెదిరింపులకు దిగినట్లు ఆదివాసి జేఏసీ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. నిజ నిర్ధారణ కోరితే పరువు నష్ట దావా ఏమిటి అంటూ ఆదివాసి సంఘాలు అయోమయంలో పడ్డారు. గత సంవత్సరం వరకు ప్రవేటు విద్యాసంస్థల్లో విద్యాబోధనలు నేర్పిన తెలుగు ఫ్యాకల్టీ అగ్రవర్ణ ఉపాధ్యాయురాలు పీజీ కోర్స్ పైనే విద్య బోధనలు నిర్వహించినట్లు సంబంధిత ప్రైవేట్ యాజమాన్యాలు అంతర్గత చర్చలు జరపడం వలన పట్టణంలో నకిలీ సర్టిఫికెట్ల ముఠా ఉంది అనే అనుమానాలు బలంగా వినిపించడం ఉన్నత విద్యవంతులకు శాపంగా మారుతుంది. ప్రభుత్వ విద్యాసంస్థలో గల నియామకాల్లో నకిలీ సర్టిఫికెట్లు గుర్తించకపోతే ప్రైవేటు సంస్థల్లో ఇంక భద్రత ఎక్కడ ఉంటుంది అని ప్రశ్న ఆదివాసి సంఘాల్లో అనుమానం కలిగిస్తుంది. తెలుగు గెస్ట్ ఫ్యాకల్టీ ఎంపిక అయినటువంటి మహిళా సర్టిఫికెట్స్ సరైనవా? కాదా? అనేది నేను తేల్చలేను అని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అంటున్నారు కానీ సంబందింత అధికారులకు పంపించి విచారణ చేపించకపోవడం అనుమానాలకు తావిస్తుంది. బెనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి ఆర్టిఐ ద్వారా వచ్చిన సర్టిఫికెట్ సరైనది కాదని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఇద్దరు లెక్చరర్లు వాదించడమే కాకుండా దానిపై ఉన్న ముద్రను కూడా తప్పు పట్టారు. బెనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి జిమెయిల్ ద్వారా జన్యూనిటీ సర్టిఫికెట్ వచ్చిందని ఆర్టిఐ ద్వారా వచ్చినది ప్రామాణికం కాదు జిమెయిల్ ద్వారా వచ్చినది మాత్రమే సరైనదని ప్రిన్సిపాల్ తో పాటు ఇద్దరు లెక్చరర్లు వాదించారు. త్రిసభ్య కమిటీ సర్టిఫికెట్స్ ని ఎలా నిర్ధారిస్తారు? పదిమంది ఇంటర్వ్యూకు హాజరు అయితే అప్పుడు సర్టిఫికెట్స్ ఎలా పరిశీలిస్తారు? ఎంపిక ఎలా చేస్తారు? దీని తలుచుకుంటేనే ఉన్నత విధ్యావంతులకు భయం కలిగిస్తుంది. ఇప్పటికైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ స్పందించి బెనారస్ హిందూ యూనివర్సిటీ పేరుతో వచ్చిన పీహెచ్డీ తెలుగు ఫ్యాకల్టీ కోర్స్ సర్టిఫికెట్ నిజనిర్ధారణ చేసి నకిలీ సర్టిఫికెట్లు సృష్టిస్తున్న వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని లేదంటే తప్పుడు సమాచారం ఇచ్చిన బెనారస్ హిందూ యూనివర్సిటీ అధికారిపై చట్టరీత్య కేసు నమోదు చెయ్యాలి అంటూ మణుగూరు మండల జేఏసీ అధ్యక్షుడు సోడే రవి రవికుమార్ డిమాండ్ చేస్తున్నారు. నిజనిర్ధారణ చేయడంలో ఇంకా జాప్యం చేస్తే త్వరలో భారీ ఎత్తున ఆదివాసి సంఘాలు జిల్లా స్థాయిలో ఉద్యమాలు చేస్తాయని మణుగూరు అధ్యక్షుడు సోడే రవి కుమార్ అధికారులకు హెచ్చరిక జారీ చేశారు.

# మణుగూరు లోని ప్రైవేట్ పాఠశాలలో కేరళ, ఒరిస్సా, స్కూల్ బస్సుల ఫిట్నెస్, బస్సు డ్రైవర్లకు చట్టపరమైన హక్కులు అమలు చేయాలి

**మణుగూరు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండలంలోని ప్రైవేట్ పాఠశాలలో కేరళ, ఒరిస్సా, స్కూల్ బస్సుల ఫిట్నెస్, బస్సు డ్రైవర్లకు చట్టపరమైన హక్కులు అమలు చేయాలనీ కోరుతూ సోమవారం నాడు మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో తహశీల్దార్ అద్దంకి నరేష్ కి ఫిర్యాదు చేసినట్లు సామాజిక సేవకుడు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరుమండలం ఏజెన్సీ ఏరియాలో కొన్ని ప్రవేట్ పాఠశాలలో కేరళ, ఒరిస్సా నుంచి టీచర్లను రప్పించి విద్యాసంస్థలు నడుపుతున్నారు కానీ ఏజెన్సీ ఏరియాలో డిగ్రీలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉన్నత చదువు చదువుకుని చాలామంది నిరుద్యోగులు ఉద్యోగం లేక ఎటు పాలుపోని పరిస్థితుల్లో దిక్కుతోచక ఉన్నారు. కావున ఏజెన్సీ ఏరియా మణుగూరులో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం బస్సులు ఫిట్నెస్ లేకపోవడం ఎక్కడపడితే అక్కడ ఆగిపోవడం సరైన అనుభవం లేని డ్రైవర్లను పెట్టి లైసెన్సు లేకుండా నడుపుతున్న పలు పాఠశాలల స్కూల్ బస్సుల్లో పరిమితికి మించి ఎక్కువ విద్యార్థులను ఎక్కించి విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తున్నారనీ, అంతేకాకుండా డ్రైవర్లకు చట్టబద్ధమైన హక్కులు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. డ్రైవర్లకు రెండు జతల యూనిఫామ్ వారాంతపు సెలవు కూడా ఇవ్వకుండా అనేక పాఠశాలలు ఇష్ట రాజ్యాంగా ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు ప్రవర్తిస్తున్నారన్నారనీ ఇట్టి విషయాన్ని పలుమార్లు మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకుపోయిన ఫలితం మాత్రం శూన్యం. ఇప్పటికైన మండల విద్యాశాఖ అధికారి స్పందించి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి లోకల్ యువతకు ఉపాధి కల్పించాలని ఆయన అధికారులను కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూతనందించిన షేక్ గౌసుద్దీన్



**సామాన్యుడు అస్త్రం వైరా :** కారేపల్లి మండల కేంద్రం పాత పోస్ట్ ఆఫీస్ సెంటర్ చెందిన తురక సర్వేశ్వరరావు అనారోగ్యంతో గత వారం క్రితం మృతి చెందారు విషయం తెలుసుకున్న తురక సర్వేశ్వరరావు దశదిన కార్యక్రమ నిమిత్తము వారి కుటుంబానికి సోమవారం 5000 రూపాయలు 50 కిలోల బియ్యంను బాధిత కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు షేక్ గౌసుద్దీన్ ఆర్థిక చేయూతను అందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తురక సర్వే రావు మృతి చెందడంతో ఆ కుటుంబం నిరాశ్రయులయ్యారు . బాధితులకు అండగా నేనున్నానంటూ వారి కుటుంబానికి ఆ దేవుడు ఓదార్పు దయచేయాలని సోమవారం వారి వద్దకు వెళ్లి , ఆపద సమయంలో మానవత్వం మంచి మనసున్న మనిషిగా మాకు చేతనందించినందుకు గాను ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్ కుల పెద్దలు తురక రాంబాబు తురక నారాయణ తురక రవి తురక కోటి బాద్వత్కోటి శ్రీనివాసరావు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 16.వ వార్డు సమస్యలు పరిష్కరించండి



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** ఇటీవల వర్షాల కారణంగా వరద నీటితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో 16వ వార్డు శ్రీ పార్థివేశ్వర దేవాలయం మరియు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి మునిగి ప్రతి ఏడాది ప్రజా రవాణా వ్యవస్థ కు కలుగుతున్న తీవ్ర ఇబ్బందులు స్థానిక ప్రజలకు తెలిసిన విషయమే దానికి గాను సోమవారం రోజున సిద్ధిపేట జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో లిఖిత పూర్వకంగా వినతి పత్రం ఇచ్చి త్వరితగతిన ఈ సమస్యకు పరిష్కారం చూపి ప్రజలకు ఉపశమనం కలిగించగలరని కోరడం జరిగిందని బిజెపి నాయకులు కమ్మరి శ్రీను మరియు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు, వారి వెంట సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్ తదితరు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీడీవో



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :** పెగడపల్లి మండలం నంచర్లలో నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వివిధ దశల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పండ్ల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎం సి చైర్మన్ రాములు గౌడ్, పంచాయతీ సెక్రెటరీ నవీన్ కుమార్,ప్రత్యేక అధికారి శంషార్ అలీ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంటాల అంజయ్య శ్యాంసుందర్ రెడ్డి, బాబు, రాకేష్, సూర అంజి తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఏ ఎం సి చైర్మన్

బుర్ర రాములు గౌడ్



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :** పెగడపల్లి మండలం నంచర్ల లో అంగన్వాడి 3 సెంటర్కు ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రతిపాదన మేరకు మంజూరైన రూపాయలు 12 లక్షల అంగన్వాడి భవన నిర్మాణం పనులను ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ త్వరలో అంగన్వాడి భవనిర్మాణం పూర్తి చేసి పిల్లలకి అందుబాటులో తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సెంచర్ అలీ పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ స్థానిక నాయకులు శ్యాంసుందర్ రెడ్డి కుంటాల అంజయ్య కుంటాల బాబు సాయిళ్ళ రాకేష్ సూర అంజి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యం

**విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం**

**చదువు, సమస్కారం, మంచి, చెడు విద్యార్థి జీవితంలో చాలా ముఖ్యం**

**అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** బూర్గుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ మరియు తదితర అంశాల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ , గజ్వేల్ షీటీమ్ బృందం ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవిటీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కిష్టారెడ్డి, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళు రామచంద్రారెడ్డి, మహేష్, మహిళ కానిస్టేబుల్ శ్యామల, గజ్వేల్ కానిస్టేబుళ్లు అరవింద్, సుధాకర్, అన్వేష్, మహిళా కానిస్టేబుల్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రరాల్లో ర్వహించాలి

**సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకువచ్చిన ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల నిర్వహించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ ను బ్రతికించాలని అంగన్వాడి పొట్ట కొట్టే విధానాలు మానుకోవాలని అన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యా పేరుతో ఐదు సంవత్సరాలలో పిల్లలను విద్యాశాఖ అప్పగించడం ద్వారా అంగన్వాడీ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని అన్నారు అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ కనీస వేతన 18వేల రూపాయలు ఈ ఎస్ ఐ పి ఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ జీవో నెంబర్ 8 సవరణ చేసి ఖాళీ పోస్టుల భర్తీ చేయాలని, 24 రోజుల సమయం వేతనం ఇవ్వాలని అన్నారు మూడు నెలల పిఆర్సి, మినీ సెంటర్లకు 11 నెల ఏరియల్సు ఇవ్వాలని డిమాండ్ చేశారు సీనియార్టీ పట్టి ఇంక్రిమెంట్ అమలు చేయాలని, ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 25న జరుగు చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, యూనియన్ నాయకులు అంజలి నాగరాణి స్వాతి దివ్య పద్మ మీరాబాయి వినోద సువర్ణ నాగరాణి ఉమాదేవి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ కార్మికులకు రెండు నెలల జీతాలు పెండింగ్

**లేదంటే సెప్టెంబర్ 24 నుండి నిరవధిక సమ్మెలోకి పోతాము.**

**హాస్పిటల్ లో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి , వీరిని రెన్యువల్ చేయవద్దు.**

**జీవో నెంబర్ 40 ప్రకారం 15 వేల నుండి 22వేల వరకు వేతనాలు ఇవ్వాలి.**

**గౌరవ అధ్యక్షులు ప్రభుత్వ హాస్పిటల్స్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ బండారి శేఖర్ డిమాండ్ .**






**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల 2 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్ని ప్రభుత్వ హాస్పిటల్ నుండి కలెక్టరెట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, కలెక్టరెట్ వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు ప్లంబర్ కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ హాస్పిటల్లో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని, వారధి ద్వారా నేరుగా కలెక్టర్ గారు చొరవ తీసుకొని జీవో నెం. 40 ప్రకారం రూ. 15,000/- ల నుండి 22వేల వరకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాబోయో కొత్త టెండర్ లో యదావిధిగా కార్మికులను కొనసాగించగలరని ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ కార్మికులు దాదాపు 250 మంది పనిచేస్తున్నారు. వీరికి గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదు. పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని ప్రతి రెండు నెలకొకసారి ఏదో ఒక రూపంలో ఆందోళనలు, వినతిపత్రాలు, నిరవధిక సమ్మెలు చేయవలసి వస్తున్నది. ఇది కేవలం ఏజిల్ కాంట్రాక్టు యాజమాన్యం కార్మికులపట్ల నిర్లక్ష్యంగా వల్లనే ప్రతిసారి ఆందోళన చేయాల్సి వస్తుంది అని అన్నారు. జీతాలు ఇవ్వమని అడిగితే ప్రభుత్వం నుండి బడ్జెట్ రావడం లేదని ప్రతిసారి చెప్పడం సిగ్గు చెటని విమర్శించారు. గత మూడు సంఎలుగా కార్మికుడికి రూ. 11,000/- లు మాత్రమే ఇస్తున్నారు. ఒకవేళ కార్మికుడు ఒక రోజు పనికి రాకుంటే రోజుకు రూ.500/- లు కట్ చేస్తున్నారు. ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించారు. పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలు చేస్తలేరన్ని విమర్శించారు. టెండర్ కాల వ్యవధి అయిపోతున్నందున, రెన్యూవల్ చేయవద్దని, కార్మికులకు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ప్రకారం జీవో నెం. 40 ప్రకారం జీతాలు రూ.15,000/- లకు పైగా ఇవ్వగలరని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో టెండర్ (కాంట్రాక్టు) వ్యవస్థను రద్దుచేసి నేరుగా "వారిధి" ద్వారా కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. నూతన కాంట్రాక్టు వ్యవస్థ వస్తే ఇప్పుడునటువంటి కార్మికులను యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు పనిచేస్తున్న కార్మికులు దాదాపు 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నవాళ్ళు ఉన్నారు. కావున ఏ ఒక్కరిని కూడా తొలగించవద్దని డిమాండ్ చేశార. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్స్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, ప్రధానకార్యదర్శి పి. కళావతి, రాజు,రేక, శంకర్, శారదా, రాకేష్ దాదాపు 100 మంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి టైక్వాండో పోటీల్లో జనగామ విద్యార్థుల సత్తా




**సామాన్యుడి అస్త్రం జనగామ :** హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ఫస్ట్ ఏషియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో జనగామ జిల్లాకు చెందిన టైక్వాండో స్టూడెంట్స్ మెడల్స్ సాధించడం జరిగింది జనగాం జిల్లా టైక్వాండో ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ మాట్లాడుతూ మెడల్ సాధించిన స్టూడెంట్స్ కి అభినందించారు. జనగామ జిల్లా పేరుని స్పోర్ట్స్ లో మంచి గుర్తింపు తీసుకొస్తున్న స్టూడెంట్స్ ఇంకా భవిష్యత్ తరాల్లో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని తెలియజేశారు. మెడల్ సాధించిన వారు.క్యోరుగిలోగోల్డ్ మెడల్ పంగ సుప్రియ సిహెచ్ అనూష సిల్వర్ మెడల్ విశ్వనాథ్ శివాని బ్రాంచ్ మెడల్ కొయ్యాల సుకుమార్, కొప్పుల దేవాన్ష్ పుంసేలో గోల్డ్ మెడల్ విశ్వనాథ్ సారిక బానోతు రుద్ర సాధించడం జరిగింది. మాస్టర్స్ ఎండి అబ్బాస్, కోచ్ మెరుగు క్రాంతి, తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 17 నా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సిపిఎం సభను జయప్రదం చేయండి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ముసపట్ల జయ సిపిఎం శాఖ కార్యదర్శి వీర తెలంగాణ పోరాట వారోత్సవాల ముగింపు సభ జనగామ పట్టణంలో 17న జరుగుతున్నది ఈ సందర్భంగా సిపిఎం అంబేద్కర్ నగర్ శాఖ కార్యదర్శి మున్సిపట్ల జయ వార్డులో తిరిగి కరపత్రాలు పంచుతూ వారు మాట్లాడుతూ తిరగ పట్టణంలో 17 తారీఖున ముగింపు సభ సందర్భంగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ వస్తున్నారు భూమికోసం భుక్తి కోసం వ్యక్తి కోసం అంతరాన్ని తనం పోవాలని మట్టి మనుషులను తట్టి లేపిన వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి సెప్టెంబర్ 17న సభ నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా జనగామ పట్టణంలో ఉన్న వివిధ వార్డుల ప్రజలు ఈ సభను విజయవంతం చేయాలని ముసుపట్ల జయ కోరారు ఈ కార్యక్రమంలో తేరాల అండాలు టాక్ ఆనంద్ కౌర్ ఏనుగుల కమల రాములు గంగ కౌరు కందుకూరి సమ్మక్క కళ్లెపు జ్యోతి శ్రీలత

## బీసీ సంక్షేమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీర స్వామిని ముందస్తు అరెస్ట్




**సామాన్యుడి అస్త్రం జనగామ :** హైదరాబాద్ లో అశోక్ సార్ అద్వర్యం లో గ్రూప్-1 విద్యార్థులకు న్యాయం చేయాలని దీక్షకు దిగుతుండడం తో ఆ దీక్షకు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య మద్దతు తెలపడంతో దీక్షలో పాల్గొంటారని నేపథ్యంలో ఈరోజు చిర్ర వీరస్వామి ని తన స్వగ్రామం కుందారం లో ఈరోజు ఉదయం అదుపులోకి తీసుకున్న పోలీసులు ఈ సందర్భంగా చిర్ర వీరస్వామి మాట్లాడుతూ గ్రూప్ 1 లో అవకతవకలు జరిగాయని గ్రూప్ 1 రద్దు చేసి మళ్లీ రీ కండక్ట్ చేయాలని , అదేవిధంగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వ ఆటలాడుకోవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

## పాలకుర్తి ప్రైమరీ పాఠశాలకు 6000 రూపాయల విలువ గల 3 ఫ్యాన్లు బహుకరించారు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఆలేటి సిద్ధిరాములు అద్వకేట్ జనగామ జిల్లా వాస్తవ్యులు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ పాలకుర్తి పాఠశాల అభివృద్ధిని గమనించి, విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచినందుకు గాను, విద్యార్థుల అవసరార్థం లైబ్రరీ గదిలోకి 6000 రూపాయల విలువ గల 3 ఫ్యాన్లు బహుకరించారు. ఇక ముందు కూడా పాఠశాల విద్యార్థులకు అవసరమయ్యేటువంటి వసతులను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈరోజు బహూకరించిన ఫ్యాన్లను పాలకుర్తి మండల ఎంఈఓ పోతుగంటి నర్సయ్య చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ కి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు

# వ్యాపారస్తుల భయం బలహీనతే అతడి పెట్టుబడి

**భయపెడుతూ బతకడమే అతని లక్ష్యం..**

**ఈ "చీడ పురుగు" ను ఎన్నేళ్లు భరించాలి....**

**జమ్మికుంటలో ఒక వ్యాపారి పై జోరుగా చర్చ...**




**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట పట్టణం జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రం. ఇక్కడ మొదటి నుండి ఆర్య వైశ్యులు ఒక్కతాటిపై నిలబడి వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ సంతోషంగా ఉంటున్నారు. చీమ కు కూడా హాని తలపెట్ట ని ఈ వ్యాపారులకు సాటి వ్యాపారే చీడపురుగుగా మారి వారి భయాన్ని బలహీనతల్ని అడ్డం పెట్టుకొని పరోక్ష దాడులకు దిగుతూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు. మొదటినుండి వివాదాస్పదుడిగా ఉన్న ఒక వ్యాపారి పై జమ్మికుంటలో చర్చ జరుగుతుంది. ఎవరైనా ఒక వ్యాపారి ఎదుగుతున్నాడు అంటే ఎలాగైనా సరే అతన్ని అనగదొక్కాలే అని ఆలోచనతో ఏదో ఒక రకంగా వారిని ఇబ్బంది పెట్టడమే ఈ చీడపురుగు లక్ష్యం. గొడవలకు దూరంగా ఉండే ఆర్యవైశ్యులు తమ కమ్యూనిటీకి చెందిన వ్యక్తి ఇలాంటి పనులు చేయడం వారు తట్టుకోలేకపోతున్నారు. గతంలో చాలాసార్లు ఇతనికి ఎదురు తిరిగినప్పటికీ ఇతని క్రిమినల్ మైండ్ తో వారిని ఇబ్బందులకు గురి చేయడంతో మనకెందుకులే ఈ లొల్లి అంటూ సైలెంట్ గా ఉండడంతో ఆ ఆ చీడపురుగు వ్యాపారి మరింత రెచ్చిపోవడం మొదలుపెట్టాడు. కేవలం ఇంతకుముందు వ్యాపారులపై రెచ్చిపోయిన ఆ వ్యాపారి ఈ మధ్యకాలంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాడు. అక్రమ సంపాదన లక్ష్యంగా వ్యాపారస్తుల పైననే కాకుండా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ భూ కబ్జాలపై తన క్రిమినల్ బ్రెయిన్ ఉపయోగించి అమాయకులైన వ్యక్తులను అడ్డుగా పెట్టుకొని వారిచేత ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేపిస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఇతను చూపించే ఈజీ మనీ కోసం చాలామంది యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా ఈ వ్యాపారి చేస్తున్న చేష్టలకు విసిగిపోయిన సాటి వ్యాపారులు అందరు కూడా ఇప్పుడు అంతర్గతంగా చర్చించుకుని ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఎన్నాళ్లు భరించాలి ఇలాంటి కీచకుడుని అనుకున్న వ్యాపారులు ఇక లాభం లేదనుకొని ఆదిలోనే అడ్డుకట్ట వేయకపోతే తీవ్ర నష్టం వాటిలే అవకాశం ఉందని అందరం కలిసికట్టుగా అతనికి తగిన బుద్ధి చెప్పాలని చర్చించుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే మీడియా కు కొంతమంది వ్యాపారులు తాము పడ్డ కష్టాలను బహిరంగంగా తెలుపుతున్నారు. ఆ వ్యాపారి చరిత్ర అతను చేసిన అక్రమాల గురించి వ్యాపారస్తుల నుండి పూర్తిస్థాయిలో విచారణ . చేసి త్వరలోనే ఆధారాలతో సహా ఆయన బండారం మొత్తం ప్రజలకు తెలిసేలా చేయాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు.

# నేటి నుండి ప్రైవేట్ కళాశాలలు నిరావధిక బంద్

**సామాన్యుడి అస్త్రం జనగామ :** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియాంబర్స్మెంట్ బకాయలను విడుదల చేయాలి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ యూనస్ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15 నుండి( నేటి నుండి) ప్రైవేటు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కళాశాలలో చేస్తున్న నిరావధిక ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జనగామ జిల్లా కమిటీలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ యూనస్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం సీజర్ బకాయిల విడుదలపై నిర్లక్ష్యం చేస్తూ ఫీజు రియంబర్స్మెంట్ పథకం చేస్తుందని అన్నారు రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తమ అధికారంలోకి వచ్చాక వెంటనే పెండింగ్లో ఉన్న పీచు బకాయిలను విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్న ఫీజుబకాయలు ఎందుకు విడుదల చేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు రాష్ట్రం అప్పుల్లో ఉన్న సంక్షేమ పథకాలు ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఎనిమిది వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు ఫీజు బకాయిలు విడుదల లేక విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు అప్పులు చేసి మరి ఫీజులు కట్టే పరిస్థితి వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలకు మంత్రులు హెలికాప్టర్లో తిరగడానికి పక్క రాష్ట్రాల్లో పత్రిక ప్రకటన ఇవ్వడానికి ఉన్న నిధులు విద్యార్థులు ఉన్నత చదువులకు ఆసరా ఉన్న ఫీజు యూనివర్సిటీ పథకానికి నిధులు ఇవ్వకుండా నేడు కళాశాల బంద్ చేయడం వల్ల విద్యార్థులు చదువులకు పూర్తి ఆటంకం కలుగుతుందని కనీసం ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టకుండా విడుదలలో నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు నేడు రాష్ట్రంలో ఫీజుబకాయల విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటు ప్రైవేట్ కళాశాలలు సైతం ఫేస్బుక్ కాయలు విడుదల లేక కళాశాలల నిర్వహణ చేయలేక సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో యాజమాన్యాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తన వైద్య విద్యాశాఖ ఉన్న ఫేస్బుక్ కాయలను విడుదల చేయడంలో వైఫల్యం చెందాడని విద్యార్థుల సదువులకు ఆటంకాలు లేకుండా ప్రభుత్వం వెంటనే కళాశాల యజమానియాలతో చర్చలు జరుపు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల





చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులతో మహా ధర్నా చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పగల రవికుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మ శెట్టి ఆర్య సిల్లా కమిటీ సభ్యులు మనిత్ రాజ్ స్నేహ ఏఐఎస్ఎఫ్ నాయకులు రవి కిరణ్ రాజు మోహన్ కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కమలాపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన ఆసరా పెన్షన్ దారులు ఎమ్మార్పీఎస్ నాయకులు

**తహసిల్దార్ కి మెమోరాడం అందజేసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వృద్ధులు దివ్యాంగులు వికలాంగులు**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో తహసిల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగినది. అందులో భాగంగా ఈరోజు కమలాపూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు శనిగరపు రవీందర్ మాదిగ ఎంఎస్పీ హనుమకొండ జిల్లా కార్యదర్శి , ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి, ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు,గీత, నేత, వికలాంగుల, దివ్యంగుల, తో తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి శనిగరపు రవీందర్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తను ఆసరా పెన్షన్ దారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి తక్షణమే వృద్ధులకు, వితంతువులకు, గీత, నేత,కార్మికులకు 2000/- నుండి 4,000/- వరకు పెంచాలని వికలాంగులకు 4000/- నుండి 6000/- కు పెంచాలని మరియు నరాలు చచ్చుబడి మంచానికి పరిమితమైనా, దివ్యంగులకు 15000/- రూపాలు పెంచాలని తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగినది, అనంతరం ఇట్టి విషయాన్ని తహసీల్దార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి



తీసుక వెళ్లాలని తహసీల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు శనిగరపు జనార్దన్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బోయిని సంపత్ , జిల్లా సహాయ కార్యదర్శి నదునూరి ప్రసాద్, దాపపేట రామ్ చందర్ మండల ఉపాధ్యక్షులు తాడే రాజు జిల్లా నాయకులు , శివరాత్రి రమేష్ మండల ప్రధాన కార్యదర్శి , ఇసంపెల్లి బాబు మండల కార్యదర్శి, పిట్టల శంకరయ్య మండల కార్యవర్గ సభ్యులు, ఆడెపు శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు, చెక్క పోచక్క మండల అధ్యక్షులు, రాములపల్లి భాగ్య మండల ఉపాధ్యక్షురాలు, ఇసంపల్లి సమ్మక్క మండల ప్రధాన కార్యదర్శి, గుర్రం తిరుపతి రెడ్డి మండల సీనియర్ నాయకులు, చేయూత,వృద్దులు, వితంతువులు, గీత, నేత, వికలాంగుల, దీవ్యంగులు, తదితరులు, పాల్గొన్నారు.

## లిబహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ కు స్వాగతం



**సామాన్యుడి అస్త్రం జనగామ సెప్టెంబర్.15** బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పైస శ్రీకాంత్ మాతృమూర్తి పైస బుచ్చమ్మ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించడానికి వస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ ని జనగామ జిల్లా పెంబర్తి కాకతీయ కళతోరణం వద్ద పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన రాష్ట్ర నాయకులు నీర్మాల రత్నం,జనగాం జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్, జిల్లా ఈసి మెంబెర్ తాంద్ర లావణ్య, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మబ్బు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ పల్లకి సేవలో పాల్గొన్న 300 మంది స్కూల్ పిల్లలు






**సామాన్యుడి అస్త్రం జనగామ సెప్టెంబర్.15** శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో రామచంద్రపురం మరియు బచ్చన్నపేట లో 21,23-08-25 న నిర్వహించబడిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మరియు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమానికి శ్రీ రామకృష్ణ స్కూల్, వాణి స్కూల్, తుమ్మబలా హైస్కూల్, రామచంద్రపురం స్కూల్, విద్యార్థులు 300 మంది పాల్గొన్నారు శ్రీ కృష్ణ వేశధారన, రాధా వేశధారణ, భారత నాట్యం, భక్తి పాటలకు డ్యాన్స్ లు చేయడం జరిగింది వారందరికీ ఈ రోజు, వారి స్కూల్ లకు వెళ్లి ప్రశంసా పత్రాలను మరియు ఎగ్జామ్ ఫ్యాడ్స్, ప్రత్యేక జ్ఞాపికలను అందిస్తూ ఉపాధ్యాయులకు పిల్లలకు శాలువాలతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు పిల్లలలకు గ్రామస్తులకు జనగామ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాముఈ కార్యక్రమంలో జనగామ కమిటీ అధ్యక్షులు శ్రీనాథ్ శ్రేష్ఠి, భువనగిరి, కమిటీల అధ్యక్షులు దేవేందర్, లింగస్వామి, సూరజ్, మదర్, మణెమ్మ,అమృత శ్రీ పండు లావణ్య, మల్లేష్, సిద్దేశ్వర్, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి,జోగిరెడ్డి, ఉపాధ్యాయులు,స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు

## వర్గల్ మండలంలో సేవా పక్షం 2025 మండల స్థాయి కార్యశాల కార్యక్రమం

**బొల్లిపల్లి తిరుపతి రెడ్డి లి(ఎం,టెక్)**

**వర్గల్ మండల్ అధ్యక్షులు**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** రాష్ట్ర పార్టీ, మెదక్ పార్లిమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు మరియు జిల్లా అధ్యక్షులు బైరీ శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు కార్యక్రమాలు చేపట్టాలి అని నిర్ణయించడం జరిగింది. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, ఉపాధ్యక్షులు దిండి నాగరాజు, కార్యదర్శి కుమ్మరి రమేష్, బూత్ అధ్యక్షులు బబ్బూరి వెంకట్, నూక బద్రి, మణికాంత్, నర్ర రవి, బొప్పిడి సుధాకర్ రెడ్డి, కాయిత రాజు, బాలు గౌడ్, రేణు దాస్, చిలువేరి శ్రీపతి, బర్కం రాజు, శ్రీనివాస్ శక్తి కేంద్ర ఇంచార్జీలు నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, టేకులపల్లి నరేందర్ రెడ్డి, పవన్, నింగ మదు ,శ్రీరాం మల్లేష్, ద్యాగ శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.

## రాచపల్లి గ్రామంలో ఆరెల్లి రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన హుజురాబాద్ శాసనసభ్యుడు కౌశిక్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని రాచపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆరెల్లి రమేష్ తల్లి ఆరెల్లి మదనమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శించి మధునమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చుక్క రంజిత్, మాజీ ఎంపీపీ సరిగమల పావని వెంకటేష్, పింగిలి రమేష్, పోలినేని సత్యనారాయణ, బుస అశోక్, అరెల్లి శ్రీకాంత్, చిదురాల నగేష్, బండ సతీష్ తదితరులు పాల్గొని మదనమ్మకు నివాళులర్పించారు.

# నడిగడ్డ తాండా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కదలికలు








**సామాన్యుడి అస్త్రం, మియాపూర్ :** మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తాండా, సుభాష్ చంద్రబోస్ నగర్, ఓంకార్ నగర్ కాలనీలలో నెలకొన్న సమస్యలపై రంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గౌరవ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, కస్టోడియన్ ఎనిమి ప్రాపర్టీ డిప్యూటీ సెక్రటరీ ముంబాయి, సెక్రటరీ అశోక్ కుమార్, సిఆర్పిఫ్ సెకండ్ కమాండెంట్ అమిత్ మిశ్రా, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి, ఆర్ డి ఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ వెంకారెడ్డి, డీసీ శశిరేఖ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**సమస్యలపై ప్రత్యక్షంగా సమీక్ష :**
ఈ సందర్భంగా గాంధీ తాండాను సందర్శించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. స్థానిక సమస్యలను విని వెంటనే పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాలు, బస్తీ దవాఖాన లాంటి మౌలిక సదుపాయాలు కల్పించామని, ఇక మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.

**ప్రజల రక్షణకు హామీ:**
గతంలో తాండా ప్రజలకు ఎదురైన ఇబ్బందులపై సీప్ఫ్ సిఆర్పిఫ్ అధికారులను కలిసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇకపై స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని గాంధీ స్పష్టం చేశారు. తాండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భద్రత కల్పించే ప్రణాళికను అమలు చేస్తామని, సమస్యల పరిష్కారం కోసం వారం రోజుల్లో సమగ్ర నివేదిక రాబట్టి చర్యలు ప్రారంభిస్తామని చెప్పారు.

**ఇళ్లు, ఆసుపత్రి, స్మశానవాటిక నిర్మాణం:**
ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి అర్హుడికి ఇళ్లు కట్టుకునే విధంగా సహకారం అందిస్తామని, నడిగడ్డ తాండాలో ఆసుపత్రి, స్మశానవాటిక నిర్మిస్తామని గాంధీ ప్రకటించారు. అంతేకాకుండా, అసంపూర్తిగా మిగిలిన రోడ్లు, డ్రైనేజీ పనులను పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**పూర్తి సహకారం వాగ్దానం:**
"తాండా అభివృద్ధి బాధ్యత నాది. ఎలాంటి సమస్య వచ్చినా మీకు నేను అండగా ఉంటాను. ప్రజలను కాపాడుకోవడంతో పాటు వారి భూములను కూడా రక్షిస్తాం" అని పి ఏ సి చైర్మన్ గాంధీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు, విద్యుత్, పారిశుధ్య విభాగ సిబ్బంది, పెద్ద సంఖ్యలో తాండా వాసులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి కాలనీ  గోపీనగర్  నెహ్రూ నగర్ ప్రజల కష్టాలు:








అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాపిరెడ్డి కాలనీ అండర్‌పాస్ రైల్వే బ్రిడ్జ్, గోపీనగర్, నెహ్రూ నగర్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కొత్తవి కావు. ఏళ్ల తరబడి వర్షాకాలం వస్తే మునిగిపోతున్న అండర్‌పాస్, ఎప్పుడూ నీరు నిలిచే డ్రైనేజీలు, సరైన ఒత్తిడితో రాని తాగునీటి సమస్య, చీకట్లో మునిగిపోయే వీధులు ఇవన్నీ స్థానిక ప్రజలకు రోజు వారీ శాపంగా మారాయి. ప్రజలు ఎన్నోసార్లు విన్నవించుకున్నారు, నిరసనలు చేశారు. కానీ అధికారులు మాత్రం ఫైళ్లలోనే పరిమితమైపోయారు. ప్రజల దైనందిన జీవితం సంక్షోభంలో పడినా, పాఠశాలకు వెళ్లే పిల్లలు, ఉద్యోగాలకు వెళ్లే పెద్దలు ప్రతిరోజూ ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించినా, అధికార యంత్రాంగం చూపిన నిర్లక్ష్యంమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నాయకులు మారబోయిన రవి యాదవ్ ప్రజావాణి కార్యక్రమంలో ఈ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఆయన ఐఏఎస్ అధికారి హేమంత్ భోర్కడే, డిప్యూటీ కమిషనర్ వి. ప్రశాంతి లకు ప్రజల తరఫున ముఖ్య సమస్యలను వివరించారు. ఆయన ప్రస్తావించిన అంశాలు ప్రజల వేదనను ప్రతిబింబిస్తున్నాయి. "ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం ప్రభుత్వం యొక్క మొదటి బాధ్యత" అని ఆయన గట్టిగా చెప్పారు. రోజూ 40 నుండి 50 వేల మంది ప్రయాణించే అండర్‌పాస్ ఇంత దయనీయ స్థితిలో ఉండటం సిగ్గుచేటు. డ్రైనేజీ పైపులు పాడైపోయి మురికినీరు రోడ్లపై ప్రవహించడం, వీధి దీపాలు లేక చీకట్లో ప్రజలు నడవడం ఇవన్నీ 21వ శతాబ్దంలో మెట్రో సిటీలో జరుగుతున్నాయంటే బాధాకరమన్నారు. ప్రజల పన్నుల డబ్బుతో జీతాలు తీసుకుంటున్న అధికారులు, ప్రతినిధులు ఈ సమస్యలను చూడనట్టు మూలుగుతూ ఉండటం తీవ్ర నిర్లక్ష్యం. పాపిరెడ్డి కాలనీ, గోపీనగర్, నెహ్రూ నగర్ ప్రజల సమస్యలు వాగ్దానాల్లోనే ముగియకుండా, తక్షణ చర్యలు తీసుకోవడం ప్రభుత్వానికి తప్పనిసరి. ప్రజల సహనాన్ని పరీక్షించడం ఆపి, సమస్యల పరిష్కారానికి స్పష్టమైన గడువులు నిర్ణయించి, పనులు పూర్తి చేయకపోతే ఈ నిర్లక్ష్యం పై ప్రజలే రోడ్డెక్కే పరిస్థితి రాకముందే మేల్కొంటే మాంచిదన్నారు.

# తరాలు మారిన మా రోడ్డు తీరు మారలేదు

**మణుగూరు మండల పరిధిలోని బుగ్గ,ఖమ్మం తోగు, బుడుగుల రహదారి సౌకర్యం కల్పించాలి**

**మణుగూరు ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రాలు అందజేసిన బుగ్గ ఖమ్మంతోగు గిరిజనులు**

**భద్రాద్రి కొత్తగూడెం :** తరాలు మారిన మా రోడ్డు తీరు మారలేదు దయచేసి ప్రభుత్వం స్పందించి బుగ్గ ఖమ్మంతోగు బుడుగుల గ్రామాల రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం నాడు మణుగూరు మండల కేంద్రం తహశీ సిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు తహశీల్దార్ అద్దంకి. నరేష్ కి ఎంపీడీవో కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మణుగూరుకు ఏడు కిలోమీటర్ల దూరంలో బుగ్గ మరో నాలుగు కిలోమీటర్ల దూరంలో ఖమ్మం తోగు, గిరిజన గ్రామాలు అక్కడికి మరో నాలుగు కిలోమీటర్ల దూరంలో బుడుగుల ఆదివాసి గ్రామం ఉంది ఈ రెండు గ్రామాలలో కలిపి సుమారు నూట ముప్పయి వరకు గిరిజన కుటుంబాలు, బుడుగులలో సుమారు యాభై వరకు ఆదివాసీ కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయనీ ఈ మూడు గ్రామాలకు సంబంధించి అనునిత్యం విద్య, వైద్యం నిత్యవసర వస్తువులు అటవీ ఉత్పత్తుల అమ్మకం బంధుమిత్రులతో శుభకార్యాలకు మణుగూరు రాకపోకలు కొనసాగించాల్సి ఉంటుందనీ పీకే ఓ సి సెక్షన్ 2 మరియు కొండాపురం భూగర్భ గని రహదారి పక్కా రోడ్డు నిర్మించారు మరో మూడు కిలోమీటర్ల వరకు రోడ్డు కొనసాగింపు నిర్మిస్తే బుగ్గ వరకు రహదారి ఇబ్బంది ఉండదనీ, బుగ్గ నుండి నాలుగు కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మాణం చేపడితే ఖమ్మం తోగు వారికి కూడా ఇబ్బంది ఉండదనీ.రహదారి సౌకర్యం లేక పిల్లాపాపలతో చాలా ఇబ్బంది పడుతున్నాం వర్షం పడితే చాలు మా రోడ్డు నరకప్రాయంగా మారుతోందనీ అత్యవసర పరిస్థితులలో గర్భిణీ స్త్రీలను డెలివరీ కోసం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలంటే గగనం అయిపోతున్నదనీ ద్విచక్ర వాహనాలు అనేకసార్లు అదుపుతప్పి జారి కిందపడి కాళ్లకు చేతులకు దెబ్బలు తగిలిన సంఘటనలు అనేకం చివరికి అంబులెన్స్ కి కూడా దారి లేదు మా విజ్ఞప్తి మేరకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వాగుల వద్ద చిన్నపాటి మరమ్మతులు నిర్వహించినా కూడా అవి తాత్కాలిక ఉపశమనం మాత్రమే ఎన్నో ఏండ్లుగా ప్రజా ప్రతినిధులకు అధికారులకు అభ్యర్థించాం కానీ పరిష్కారం కాకపోవటం బాధాకరం దీర్ఘకాలిక సమస్యగా గుర్తించి మా ఇబ్బందులను మేము పడుతున్న కష్టాలను ప్రభుత్వం గుర్తించి బుగ్గ ఖమ్మం తోగు వీలైతే బుడుగుల వరకు రహదారి సౌకర్యం కల్పించాలినీ ప్రభుత్వాన్ని జిల్లా అధికారులను ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గ,ఖమ్మం తో గ్రామాలకు చెందిన గిరిజనులు శెట్టిపల్లి బాలరాజు, శెట్టిపల్లి గోపాల్, వట్టం బిక్షం, వట్టం సారయ్య, శెట్టిపల్లి చిరంజీవి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్టు ద్వారా వాలంటీర్ల నియామకం

**ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్**




**పెద్దపల్లి :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వివిధ రకాల ఆనారోగ్యంతో వచ్చే బాధితులకు సేవలందించేందు కు పెద్దపల్లి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నలుగురు వాలంటీర్లను నియమించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్, కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వచ్చే బాధితుల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ నియంత్రణతో పాటు వివిధ రకాల సేవలందించేందుకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, జిల్లా యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్, ట్రస్ట్ కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ సహకారంతో నలుగురు వాలంటీర్లను నియమించేందు కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను అనుమతి కోరగా వెంటనే స్పందించి సోమవారం జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశా రు. ట్రస్టు ద్వారా సేవలందిం చేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, సూపరిండెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాలంటీర్లు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 ఒంటిగంట వరకు సేవలందించ నునట్లు తెలిపారు. అలాగే త్వరలోనే రోగులకు టోకెన్ పద్ధతిలో 50 మందికి సరిపడు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చే బాధితులకు సేవలందించేందుకు ముందుకు వచ్చిన యాదవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత నెలలో 210, ఈ నెలలో ఇప్పటికి 129 డెలివరీలు చేశామని తెలిపారు. త్వరలో సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్, యంత్రాలను అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ట్రస్ట్ ద్వారా సేవలందించడంతో హాస్పిటల్ కు వచ్చే బాధితుల కు అన్ని రకాల సేవలు చేయడానికి వైద్య బృందం 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ విజయ్ కుమార్, మేకల మల్లేశం యాదవ్, సందనవేణి రాజేందర్ యాదవ్, శిలారపు పర్వతాలు యాదవ్, కావేటి రాజగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హాఫీజ్‌పేట్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చర్చలు




**సామాన్యుడి అస్త్రం, హాఫీజ్‌పేట్:** హాఫీజ్‌పేట్ ప్రభుత్వ పాఠశాల సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేస్తున్నారు. సోమవారం పాఠశాలకు వెళ్లి సిబ్బందితో స్థానిక నాయకులు సమావేశమయ్యారు, పాఠశాల అభివృద్ధి దిశగా చర్చలు జరిగాయి. ఎప్పటినుంచో వివాదాస్పదంగా ఉన్న పాఠశాల ప్రహరీ గోడ అంశం పై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. సంబంధిత వ్యక్తులు దీనిపై సానుకూల దృక్పథాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ధాత్రి నాథ్ గౌడ్ విశ్వాసం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు ప్రైవేట్ పాఠశాల తరహాలో హాఫీజ్‌పేట్ పాఠశాలను అభివృద్ధి చెయ్యాలన్నారు. సాఫ్ట్వేర్ కంపెనీలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఆధునిక వసతులు, మౌలిక సదుపాయాలు, పరిశుభ్ర వాతావరణం కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధాత్రి గౌడ్, బోయిని మహేష్ యాదవ్, పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు, బోధనా సిబ్బంది పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ం

## ప్రజావాణికి 17 ఫిర్యాదులు




**సామాన్యుడి అస్త్రం, చందానగర్:** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ సర్కిల్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక ప్రజలు తమ సమస్యలను అధికారులకు వినిపించారు. సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించారు. అధికారుల తెలిపిన వివరాల ప్రకారం, టౌన్ ప్లానింగ్ విభాగంలో 15 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. అలాగే ఇంజినీరింగ్ వింగ్, యూబీడీ విభాగాలలో ఒక్కో ఫిర్యాదు అందింది. రెవెన్యూ, హెల్త్ అండ్ శానిటేషన్, యూసీడీ, ఎలక్ట్రికల్ తదితర విభాగాలలో మాత్రం ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. మొత్తం 17 ఫిర్యాదులను స్వీకరించామని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని సంబంధిత విభాగాల అధికారులు తెలియజేసారు.

## కొత్తకుంట చెరువు కట్టపై గార్డెన్, బతుకమ్మ పాండ్ నిర్మాణం

-వాసవి లేక్ సిటీ యాజమాన్యం స్పందన



**సామాన్యుడి అస్త్రం, హాఫీజ్‌పేట్:** హాఫీజ్‌పేట్ గ్రామస్తులు, హనుమాన్ యూత్ సభ్యులు, ప్రకాష్‌నగర్, వినాయక్‌నగర్ అసోసియేషన్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు వాసవి లేక్ సిటీ యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. యాజమాన్యం ప్రతినిధులు మాట్లాడుతూ, కొత్తకుంట చెరువు కట్టపై సుందరమైన గార్డెన్‌ను ఏర్పాటు చేస్తామని, అందులో వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు నాటిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ముందుగా ఇచ్చిన మాట ప్రకారం కట్టమైసమ్మ ఆలయం పునర్నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలిపారు. బతుకమ్మ పండుగల సందర్భంలో మహిళలు ఉపయోగించుకునేలా ప్రత్యేక బతుకమ్మ పాండ్‌ను నిర్మించబోతున్నట్టు యాజమాన్యం వెల్లడించింది. అదనంగా, కొత్తకుంట వాకర్స్ క్లబ్ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్స్, వాకర్స్ కోసం ప్రత్యేక వాష్‌రూమ్స్ నిర్మించేందుకు సిద్ధమని తెలిపింది. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు దాత్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ, "గ్రామస్తుల అభ్యర్థనలకు వాసవి లేక్ సిటీ యాజమాన్యం వెంటనే స్పందించడం సంతోషకరం. చెరువు కట్ట అందంగా మారడమే కాకుండా, ఆలయం పునర్నిర్మాణం, బతుకమ్మ పాండ్, వాకర్స్ సౌకర్యాలు ఏర్పాటుతో ప్రజల అవసరాలు తీరనున్నాయి" అని పేర్కొన్నారు.

## కవితక్క నువ్వు సూపర్

**హైదరాబాద్ :** కొడంగల్ నారాయణపేట్ ఎత్తిపోతల పథకం నిర్వాసిత రైతులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట్ జిల్లా దామరగిద్ద మండలంలోని కానుకుర్తి గ్రామాన్ని జూలై 31న సందర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతుపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎత్తిపోతల పథకం కోసం భూములు కోల్పోతున్న రైతుల పక్షాన గళమెత్తిన కవితకు రైతులు అక్షరంగా "అక్కా.. మీ వల్లనే మా భూముల పరిహారం రూ.14 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెరిగింది" అంటూ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సంతకాలతో లేఖలు రాస్తూ కవితకు కృతజ్ఞతలు తెలిపారు. వారి భూములు కోల్పోతున్న నేపథ్యంలో, తగిన నష్టపరిహారం లభించకపోతే తమ జీవితం అడుగడుగునా అస్తవ్యస్తమవుతుందని వారు వివరించారు. ఎమ్మెల్సీ కవిత రైతుల తరఫున ధీటుగా నిలబడుతూ, "ఎకరానికి కనీసం రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలి" అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాదు, పరిహారం పెంచేవరకు రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.రైతులపై ప్రభుత్వ నియంత్రణ, పోలీసులు నిర్బంధానికి పాల్పడి భూములను బలవంతంగా లాక్కునే ప్రయత్నాలను కవిత తీవ్రంగా ఖండించారు. ఈ అంశాన్ని బయటపెట్టి ప్రజల ముందుకు తీసుకువచ్చారు. కవిత ఒత్తిడి, రైతుల నిరంతర పోరాటం ఫలితంగా చివరికి రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి "ఒక్కో ఎకరాకు రూ.20 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని" అధికారికంగా హామీ ఇచ్చింది. ఈ నిర్ణయంతో ప్రాజెక్టు నిర్వాసిత రైతులు జాగృతి అధ్యక్షురాలు కవితకు ధన్యవాదాలు తెలిపారు.

# నంత్ అంబానీ వంతారాకు ఊరట



అనంత్ అంబానీ స్థాపించిన వంతారా సంస్థకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. నిబంధనలకు అనుగుణంగా వంతారాకు ఆలయ ఏనుగులను తరలిస్తే.. అందులో ఎలాంటి తప్పూ లేదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ క్రమంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏనుగుల తరలింపుపై సంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. గుజరాత్ జామ్‌నగర్‌లోని వంతారా వన్యప్రాణుల సంరక్షణ కేంద్రానికి ఏనుగుల తరలింపును సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరిపింది. ఈ క్రమంలో ఈ విషయంపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా వంతారాకు క్లీన్‌చిట్ ఇచ్చినట్లు జస్టిస్ పంకజ్ మిథల్, జస్టిస్ పీబీ వరాలేలతో కూడిన ధర్మాసనం గుర్తు చేసింది. ఏనుగుల తరలింపులో తప్పులేమీ లేదు, నిబంధనల ప్రకారం జరిగితే సరే. ఏనుగులు బాధపడుతున్నాయ్ అని చెప్పినప్పుడు.. దానికి ఆధారాలేమిటో కూడా పిటిషనర్ చూపించాలి కదా. ఇది దేశ గర్వంగా భావించే విషయం. కాబట్టి దీన్ని తక్కువ చేయకండి. పిటిషన్‌లో పేర్కొన్న ఆరోపణలు అస్పష్టమైనవిగా కనిపిస్తున్నాయి. విచారణ కొనసాగించాలంటే, పిటిషనర్లు తమ వాదనలను స్పష్టంగా, ఆధారాలతో సమర్పించాల్సిన అవసరం ఉంది అని కోర్టు అభిప్రాయపడింది. ఈ క్రమంలో.. వంతారాలో బందీలుగా ఉన్న ఏనుగులను వాటి యజమానులకు తిరిగి ఇవ్వడానికి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ జయసుకిన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను అస్పష్టమైనదిగా న్యాయస్థానం తోసిపుచ్చిం ది. వంతారాపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఇచ్చిన నివేదికను పరిశీలించిన అనంతరం ఈవిషయంపై వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. వంతారాలో చట్టాలను పాటించట్లేదని.. విదేశాలు, వివిధ రాష్ట్రాల నుంచి ఏనుగులను అక్రమంగా తీసుకువస్తున్నారని ఆరోపిస్తూ.. ఇటీవల పలు వన్యప్రాణుల సంరక్షణ సంస్థలు సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశాయి. దీనిపై దర్యాప్తు చేయడానికి ఇటీవల సుప్రీంకోర్టు జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నేతృత్వంలో నలుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ.. వంతారా సంస్థ అంతర్జాతీయ ప్రమాణాలు, వన్యప్రాణుల సంక్షేమం, ఆర్థిక పారదర్శకత వంటి అంశాల్లో సవ్యంగా ఉందంటూ నివేదికను ఇచ్చింది. ఆ నివేదికను సర్వోన్నత న్యాయస్థానం ఆమోదించింది కూడా. అయితే ఇదంతా బయటి దేశాల నుంచి జరుగుతున్న కుట్ర అని, భారత్ చేస్తున్న మంచి పనులపై జంతువుల వేటను అనుమతించే దేశాలు ఈవిధంగా అభ్యంతరాలు లేవనెత్తుతున్నాయని.. ఈ విషయంలో దర్యాప్తునకు తాము అన్నివిధాలా సిట్‌కు సహకరిస్తామని వంతారా తరఫు న్యాయవాది మొదటి నుంచి చెబుతూ వస్తున్నారు.

# ‘ఆ పప్పులు ఉడకవు.. శభాష్ భారత్’



రష్యా చమురు, ఆయుధ కొనుగోళ్ల విషయంలో భారత్‌పై ట్రంప్ కోపం ఇంకా చల్లారినట్లు కనిపించడం లేదు. ఈ క్రమంలో ఈయూ, జీ7, నాటో సహా పలు దేశాలపైనా ఆయన ఒత్తిడి చేస్తుండడం చూస్తున్నాం. అమెరికాలాగే ఆ దేశాలకు భారతీయ వస్తువులపై సుంకాల మోత మోగించాలంటూ సూచిస్తున్నారాయన. అయితే ఈ విషయంలో ఆయనకు చేదు అనుభవమే ఎదురవుతోంది!. తాజాగా ఈ పరిణామంపై రష్యా స్పందించింది. భారత్‌తో తమ సంబంధాలు స్థిరంగా కొనసాగుతున్నాయని.. ఇరు దేశాల సంబంధాలను దెబ్బ తీయాలనే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో అమెరికాకు మెత్తగా మొట్టికాయలు వేసింది. “ఇండియా-రష్యా సంబంధాలు స్థిరంగా, ధైర్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈ బంధాన్ని భంగం చేయాలనే ప్రయత్నాలు విఫలం కాక తప్పదు. అమెరికా, నాటో దేశాల ఒత్తిడిని ఎదుర్కొంటూ రష్యా చమురు కొనుగోలు కొనసాగిస్తున్నందుకు ఇండియాను అభినందించాల్సిందే. బాహ్య బెదిరింపులు, విమర్శలు ఉన్నా, ఇండియా తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తుండటం గమనార్హం అని రష్యా విదేశాంగ శాఖ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రకటనలో పేర్కొంది. ఇండియా వైఖరి.. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇండియా-రష్యా స్నేహబంధం స్ఫూర్తి, సంప్రదాయాలపై ఆధారపడి ఉంది. ఇది అంతర్జాతీయ వ్యవహారాల్లో వ్యూహాత్మక స్వయం ఇండియా నిర్ణయాన్ని ప్రతిబింబిస్తోంది. ఇరు దేశాలు మిలిటరీ ఉత్పత్తులు, అంతరిక్ష మిషన్లు, అణు శక్తి, రష్యన్ చమురు పరిశోధనలో భారత పెట్టుబడులు వంటి రంగాల్లో పనిచేస్తున్నాయి. నూతన చెల్లింపు వ్యవస్థలు, జాతీయ కరెన్సీల వినియోగం, పరస్పర రవాణా మార్గాల అభివృద్ధి వంటి అంశాల్లో కూడా సహకారం కొనసాగుతోంది అని పేర్కొంది. ఇదిలా ఉంటే.. ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం భారత ఉత్పత్తులపై తొలుత 25% ప్రతీకార సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. అటుపై రష్యా చమురు, రక్షణ సామాగ్రి కొనుగోళ్ల నేపథ్యంతో పెనాల్టీ కింద మరో 25% శాతం విధించారు. ఈ టారిఫ్‌లను భారత్ అన్యాయంగా పేర్కొంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం జాతీయ ప్రయోజనాల, మార్కెట్ అవసరాల ఆధారంగా జరుగుతోందని భారత్ స్పష్టం చేసింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో.. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. రష్యా భారత్ ఆర్థిక వ్యవస్థలు డెడ్.. వాటి గురించి పట్టించుకోవాల్సిన అవసరం తనకు లేదంటూ సంచలన కామెంట్ చేశారు. అయినప్పటికీ.. అమెరికా ఒత్తిడికి తలవంచే ప్రసక్తే లేదని, స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే హక్కు తమ దేశానికి ఉందని భారత్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగానే ఉక్రెయిన్ శాంతి చర్చల్లో భాగంగా అలస్కాలో పుతిన్‌తో భేటీ తర్వాత ట్రంప్ స్వరం కాస్త తగ్గింది. ఉక్రెయిన్ డీల్ కుదిరితే భారత సుంకాల విషయంలో ఆలోచన చేయొచ్చని అన్నారాయన. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరాలంటే.. వ్యవసాయం, పాడి పరిశ్రమలపై రాయితీలు ఇవ్వలేమని కుండబద్దలు కొట్టేసింది. ఈ క్రమంలో.. ఈ రంగాలను రెడ్ లైన్స్‌గా అభివర్ణించింది. మరోవైపు.. ఎగుమతిదారులపై ప్రభావం తగ్గించేందుకు భారత ప్రభుత్వం ఆర్థిక మద్దతు ప్యాకేజీలు ప్రకటించే అవకాశముందనే విశ్లేషణ నడిచింది. ఈలోపు ట్రంప్-మోదీల పరస్పర సోషల్ మీడియా సంభాషణతో ఈ చర్చలు ముందుకు సాగవచ్చనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# త్వరలో ట్రేడ్‌డీల్ కుదరనుందా?

**ఇంటర్నెట్‌డెస్క్:** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగించడంతో భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో అనిశ్చితి నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు వాటిలో కదలిక రానున్నట్లు కనిపిస్తోంది. ఈ రోజు రాత్రికి అమెరికా ప్రతినిధి భారత్‌కు రానున్నారని కేంద్ర ప్రభుత్వ అధికారులు మీడియాకు వెల్లడించారు. దాంతో మంగళవారం రెండు దేశాల మధ్య మళ్లీ చర్చలు జరగనున్నాయని పేర్కొన్నాయి.



మార్చి నుంచి ట్రేడ్ డీల్ కోసం అమెరికా-భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతోన్న సంగతి తెలిసిందే ఇప్పటివరకు ఇరు దేశాల ప్రతినిధులు ఐదు దఫాలుగా చర్చించారు. ఆరవ రౌండ్‌కోసం ఆగస్టు 25న యూఎస్ బృందం భారత్‌కు వస్తుందని భావించారు. కానీ సుంకాల ఎఫెక్ట్‌తో ఆ పర్యటన కాస్తా రద్దయింది. అయితే ఒప్పందంలో మొదటి దశను ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదిలాఉంటే.. భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానంటూ ట్రంప్ పోస్ట్ పెట్టగా.. తాను కూడా అమెరికా అధ్యక్షుడితో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానని మన ప్రధాని బదులిచ్చారు. ఈ నేపథ్యంలో యూఎస్ ప్రతినిధి భారత్ పర్యటన చోటుచేసుకుంటోంది.

రష్యాతో భారత్ కొనసాగిస్తున్న విధానాలపై ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పదే పదే నోరుపారేసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజా పరిణామాల వేళ.. నవారో మళ్లీ స్పందించారు. చర్చలకు భారత్‌ను ఒప్పించామనే అర్థంలో వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఇరుదేశాల మధ్య చర్చలు సానుకూలంగానే కొనసాగుతున్నాయని, ఇరుపక్షాలు సంతృప్తికరంగా ఉన్నాయని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల పేర్కొన్నారు. మొదటి విడత ఒప్పందం నవంబర్ నాటికి ఖరారయ్యే అవకాశం ఉందన్నారు. వీటికి సంబంధించి చర్యలు చేపట్టాలని ఈ ఫిబ్రవరిలో భేటీ సందర్భంగా ట్రంప్-మోదీలు తమ ప్రతినిధి బృందాలను ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం భారత్ ఎగుమతులపై 50 శాతం అమెరికా సుంకాల భారం పడుతోంది.

## అమెరికా చెప్పినట్టు చేస్తే ప్రతిచర్యలు తప్పవు.. చైనా స్ట్రాంగ్ వార్నింగ్



చైనా తోపాటు పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై డ్రాగన్ కంట్రీ తీవ్రంగా స్పందించింది. కేవలం ఏకపక్షంగా వేధించేందుకు, ఆర్థిక బలప్రదర్శనకు అమెరికా ఇటువంటి చర్యలు చేపడుతోందని ఆరోపించింది. అమెరికా చెప్పినట్టు చేస్తే తాము ప్రతిచర్యలు చేపడతామని తీవ్ర హెచ్చరిక చేసింది. స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో సోమవారం నుంచి రెండు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు మొదలైన వేళ చైనా నుంచి ఈ స్పందన రావడం గమనార్హం.
రోజువారీ సాధారణ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా చైనా విదేశాంగశాఖ ప్రతినిధి లిన్ జిన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని ఇతర దేశాల వలె రష్యాతో కూడా తమకు సాధారణ సంబంధాలున్నాయన్నారు. ఇది అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా అనుగుణంగానే ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా చర్యలు ఏకపక్ష వేధింపులు, ఆర్థిక బలప్రదర్శనకు నిదర్శనమని మండిపడ్డారు. ఈ చర్యలు తీవ్ర స్థాయిలో అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను దెబ్బతీస్తాయన్నారు. ప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక పంపిణీ వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. భయపెట్టడం, ఒత్తిడి చేయడం లాంటివి సమస్యలను పరిష్కరించలేవని ఎప్పుడో నిరూపితమైందని లిన్‌జిన్ అన్నారు. ఉక్రెయిన్ విషయంలో చైనా విధానం ఎప్పుడూ ఒక్కటేనని, కేవలం చర్చలు, సంప్రదింపులతోనే ఆచరణయోగ్యమైన పరిష్కార మార్గం లభిస్తుందని పేర్కొన్నారు. ఏకపక్ష ఆంక్షలను చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఐరోపా, అమెరికా ఇప్పటికే రష్యాతో వ్యాపార లావాదేవీలు జరుపుతున్నాయని గుర్తుచేశారు. చైనా, రష్యా సంస్థల మధ్య సహకారం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు అనుగుణంగా ఉంటుందని తెలిపారు.

## చట్టవిరుద్ధంగా ఉంటే..‘ఎస్ఐఆర్’ను రద్దు చేస్తాం



**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం ‘ఎస్ఐఆర్’ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేకపోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది.

వంతారాకు ఆలయ ఏనుగులు.. అందులో తప్పేం లేదన్న సుప్రీంకోర్టు

కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల ‘ప్రత్యేక సమగ్ర సవరణ’ పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

## హిందూమతంలో సమానత్వం ఉంటే వేరే మతంలోకి ఎందుకు మారుతారు..?



హిందువుల్లో కొందరు తమ మతాన్ని వదిలి మరో మతంలోకి మారుతుండటంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. హిందూ మతంలో సమానత్వం ఉంటే మరో మతంలోకి మారడమనేది ఉండదని అన్నారు. సోమవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ‘హిందూ మతంలో సమానత్వం ఉంటే ఎవరైనా ఎందుకు వేరే మతంలోకి మారతారు..?’ అని సిద్ధరామయ్య ప్రశ్నించారు. ప్రజలను మతం మారమని ఏ రాజకీయ పార్టీ కోరదని, అయినప్పటికీ మతమార్పిడులు జరుగుతున్నాయని అన్నారు. అది వారి హక్కు అని చెప్పారు. ‘హిందూమతంలో సమానత్వమే ఉంటే అంటరానితనం ఇంకా ఎందుకు మిగిలి ఉంది..? అంటరానితనాన్ని మనం సృష్టించామా..? ఇస్లాం, క్రైస్తవం, ఇతర ఏ మతాల్లోనైనా అసమానత్వం ఉండొచ్చు. మేముకానీ బీజేపీకానీ ఎవరినీ మతం మారమని కోరం, ప్రజలే మతం మారుతుంటారు, అది వారి హక్కు కూడా’ అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. హిందువులను టార్గెట్ చేస్తూ కర్ణాటక సీఎం చేసిన వ్యాఖ్యలపై విపక్షాలు మండిపడ్డాయి. కులం, మతం పేరుతో ప్రజలను విభజించేందుకు సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారని అసెంబ్లీలో విపక్ష నేత ఆర్ అశోక్ విమర్శించారు. అసమానత్వంపై ముస్లింలను సిద్ధరామయ్య ప్రశ్నించగలరా..? అని విమర్శించారు. దీనికిముందు బెంగళూరు శివాజీనగర్ మెట్రోస్టేషన్ పేరును సెయింట్ మేరీగా మార్చే ఒక ప్రతిపాదనకు సిద్ధరామయ్య ఆమోదం తెలిపారు. అది కూడా వివాదమైంది. సెయింట్ మేరి బాసిలికా వార్షిక కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధరామయ్య.. శివాజీనగర్ మెట్రో స్టేషన్ పేరును సెయింట్ మేరీగా మారుస్తామని ఆర్చిబిషప్ పీటర్ మచడోకు హామీ ఇచ్చారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రానికి పంపుతామని చెప్పారు. దీన్ని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. బుజ్జగింపు రాజకీయాల కోసం మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తోందని విమర్శించింది.

## దేశంలోని చొరబాటుదారులను వెనక్కి పంపుతాం



**పూర్ణియా:** దేశంలోని చొరబాటుదారులందర్నీ తమ ప్రభుత్వం వెనక్కి పంపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రీయ జనతా దళ్ కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ ఐడెంటిటీని ప్రమాదంలో పడేస్తున్నాయని విమర్శించారు. ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైందని అన్నారు. పూర్ణియాలో సోమవారం నాడు పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేకున్నాయని, అందువల్లే అనవసరమైన అంశాలను లేవనెత్తుతున్నాయని ఎద్దేవా చేశారు. అయితే బిహార్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ‘ఈ రోజు సీమాంచల్, ఈస్ట్రన్ ఇండియాలో డొమోగ్రాఫిక్ సంక్షోభం తలెత్తింది. బిహార్, బెంగాల్, అస్సాం, చాలా రాష్ట్రాలు తమ ఆడకూతుళ్లు, సోదరీమణుల భద్రతపై ఆందోళనగా ఉన్నాయి. అందుకోసమే ఎర్రకోట నుంచి నేను డెమోగ్రఫీ మిషన్‌ను ప్రకటించాను. కానీ ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్, ఆర్జేడీలు చొరబాటుదారులకు కొమ్ముకాస్తూ నిస్సిగ్గుగా నినాదాలు చేస్తున్నాయి. బయట దేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులను కాపాడేందుకు యాత్రలు తీస్తున్నాయి’ అని మోదీ విరుచుకుపడ్డారు. సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారని, తాము మాత్రం ‘సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్’నే విశ్వసిస్తామని మోదీ చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా గణనీయంగా తగ్గిన జీఎస్టీ సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ప్రజల పొదుపు పట్ల తనకున్న చిత్తశుద్ధి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. జీఎస్టీ తగ్గింపుల కారణంగా వంటింటి ఖర్చులు చాలా వరకూ తగ్గుతాయని వివరించారు. టూత్‌పేస్ట్ నుంచి సబ్బులు, షాంపూలు, నెయ్యి, ఇతర ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయని చెప్పారు. పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

# కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూత

-మొదటిపేజీ తరువాయి

కోట్ల రూపాయలు చెల్లించలేరా? అంటూ ప్రశ్నించారు. నక్సలైట్లను ఎన్ కౌంటర్ చేయడంపైనా కేంద్ర మంత్రి తీవ్ర స్థాయిలో స్పందించారు. "దేశాన్ని రక్షించే ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండాలి. అట్లా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరి చేతిలో తుపాకీ ఉన్నా సంఘ విద్రోహ శక్తిగానే భావిస్తాం. అందుకే తుపాకీ విడిచి లొంగిపోవాలని కోరుతున్నాం. అట్లా కాకుండా తుపాకులతో మేం కాలుస్తూనే ఉంటాం... మీరు మాత్రం చర్చలకు పిలవాల్సిందేనంటే వినే పిరికిపంద ప్రభుత్వం మాది కాదు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమిత్ షా నాయకత్వంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించి తీరుతాం"అని స్పష్టం చేశారు. జాతీయ జెండా ఎగరనీయబోమని, ఎన్నికలే జరపనీయబోమని ఏ దేశపోళ్లు అనాలే... మీరే చెప్పాలంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో యూరియా కొరతకు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం, యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా చర్యల్లేకపోవడంవల్లే ఈ దుస్థితి తలెత్తిందని చెప్పారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే...ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంవల్ల రాష్ట్రంలోని 15 నుండి 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడింది. గత పదేళ్లపాటు కేసీఆర్ ఫీజు రీయంబర్స్ మెంట్ ఇయ్యక తిప్పలు పెట్టారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కు బ్రాండ్ అంబాసిడర్ మేమేనని ఇన్నాళ్లు సంకలు గుద్దుకున్న కాంగ్రెసోళ్లు 20 నెలలుగా ఆ బకాయిలియ్యకుండా మోసం చేస్తున్నరు. ? కేసీఆర్ కు, మీకు తేడా ఏముంది? పంజాబ్ పోయి చెక్కులిచ్చి బౌన్స్ చేసి తెలంగాణ పరువును బజారున పడేస్తే.... ఈ కాంగ్రెసోళ్లు టోకెన్ల మీద టోకెన్లు ఇస్తూ మోసం చేస్తున్నరే తప్ప పైసా ఇయ్యడం లేదు. కాంగ్రెస్ నమ్మిన పాపానికి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయింది. ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి ఈ రాష్ట్రంలో ఏటా 15 లక్షల మందికిపైగా పేద విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ వంటి ఉన్నత కోర్సులను చదువుకుంటున్నరు. నాలుగైదు ఏళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ పైసలు చెల్లించకపోతే వాళ్ల పరిస్థితి ఏంది? ఫీజు రీయంబర్స్ మెంట్ ఉందనే ఉద్దేశంతోనే ఉన్నత విద్యా కోర్సుల్లో చేరిన విద్యార్థులు ఇయాళ నడిరోడ్డున పడ్డరు. ఫీజుల కట్టకపోవడంవల్ల



కాలేజీలు మెడపట్టి బయటకు నెట్టేస్తున్నయి. ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్నరు కదా?... పేద విద్యార్థుల కోసం రూ.8 వేల కట్టలేరా? కాలేజీలు బంద్ అయితే విద్యార్థులు ఎటు పోవాలి? ఏం చదువుకోవాలి? వాళ్ల భవిష్యత్తును రోడ్డున పడేస్తారా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యమంటే? కాలేజీ యాజమాన్యాలకు ఆనాడే చెప్పిన. కాంగ్రెస్ టోకెన్ల పేరుతో మోసం చేస్తదే తప్ప మీ గోడు పట్టించుకోదని. ఆనాడు చర్చలకు వెళ్లి వాళ్ల మాటలు నమ్మి కాలేజీ యాజమాన్యాలు మోసపోయాయి. కాలేజీ యాజమన్యాల్లో కొందరు కాంగ్రెస్ తొత్తులు ఉన్నందునే వాళ్లకు ఈ దుస్థితి ఏర్పడింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా. పేదోడు తెలంగాణలో బతకాలంటే భయమైతుంది. రోగమొస్తే కూడా పట్టించుకునే నాథుడే లేకపాయే... ఆరోగ్యశ్రీ పథకం కూడా మాదేనని జబ్బలు చర్చుకున్న కాంగ్రెసోళ్లు ఆరోగ్యశ్రీ బకాయిలు ఇవ్వకపోవడంతో రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రానీయ్యడం లేదు. ఆరోగ్యశ్రీ పైసలియ్యనిదే ఆసుపత్రుల్లోకి అడుగు పెట్టనిచ్చేదే లేదని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులోళ్లు తెగేసి చెబుతున్నరు. పోనీ సర్కారు దవాఖానాకైనా పోదామంటే సూది లేకపాయే, మందు బిళ్లలు కూడా లేకపాయే. మరి ఏం చేయాలే.... పేదోడికి రోగమొస్తే చావాల్సిందేనా? ఇందుకోసమేనా? కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించింది? ప్రజా సమస్యలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ స్పందించవు. ఏమైనా అంటే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాం అంటూ రచ్చ చేస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నయ్. రైల్వే స్టేషన్ల అభివృద్ధి పేరుతో అదానీ, అంబానీలకు కట్టబెట్టాలని చూస్తున్నారంటూ కమ్యూనిస్టులు చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా.... అభివృద్ధిపై కాకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు కాబట్టే కమ్యూనిస్టులు కాలగర్భంలో కలిసిపోయారు. అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం కాబట్టే 2 సీట్ల నుండి కేంద్రంలో వరుసగా 3 సార్లు అధికారంలోకి వచ్చినం. నక్సల్స్ ఎన్ కౌంటర్ పై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ...నక్సల్స్ చంపింది ఎవరిని? పేదలు, ఆదివాసీ బిడ్డలనే కదా? మావోయిస్టులను సమర్థించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చిట్టెం నర్సిరెడ్డి, శ్రీపాదరావు, రాగ్యానాయక్ సహా ఎంతో మందిని నక్సల్స్ చంపారు. డ్యూటీ చేస్తున్న పోలీసులను కూడా నక్సల్స్ పొట్టనపెట్టుకుంటున్నారు కదా? పొట్ట కూటి కోసం డ్యూటీ చేస్తున్న వాళ్లను చంపితే మాట్లాడరా? చనిపోయినోళ్లంతా ప్రజలే కదా? తెలుగు వాళ్లే కదా?దేశాన్ని రక్షించే ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండాలి. అట్లా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరి చేతిలో తుపాకీ ఉన్నా సంఘ విద్రోహ శక్తిగానే భావిస్తాం. అందుకే తుపాకీ విడిచి లొంగిపోవాలని కోరుతున్నాం. అట్లా కాకుండా తుపాకులతో మేం కాలుస్తూనే ఉంటాం... మీరు మాత్రం చర్చలకు పిలవాల్సిందేనంటే వినే పిరికిపంద ప్రభుత్వం మాది కాదు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమిత్ షా నాయకత్వంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించి తీరుతాం. జాతీయ జెండా ఎగరనీయని, ఎన్నికలే జరపనీయని, ఆదివాసీ అమాయకబిడ్డలను చంపేటోళ్లను ఏమనాలి? ఏ దేశపోళ్లు అనాలే... మీరే చెప్పండి.పంచాయతీ ఎన్నికల జాప్యంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ...గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే దమ్ములేక రకరకాల సాకులు చెబుతోంది. గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులిస్తోంది కేంద్రమే. అయినా కేంద్రం ఏమీ ఇవ్వడం లేదని తిట్టడం సిగ్గు చేటు.రాష్ట్రంలో యూరియా కొరత, రైతుల కష్టాలపై స్పందిస్తూ...రబీ సీజన్ లో 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపితే... 2.05 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మిగిలింది. ఆ యూరియాను ఏం చేశారో చెప్పడం లేదు. పంపిణీ చేసిన యూరియాను ప్లాన్ ప్రకారం సరఫరా చేయడం లేదు. పైగా యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా పట్టించుకోరు. నిన్ననే మిర్యాలగూడలో ఎమ్మెల్యే గన్ మెన్ లారీ యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించబోవడమే ఇందుకు నిదర్శనం. అసలు కాంగ్రెస్ కు ప్లానే లేదు. రబీ యూరియా వినియోగంపై లెక్కా పత్రం లేదు. ఇదేమని అడిగితే... కేంద్రాన్ని బదనాం చేయడమే పెట్టుకున్నరు. ఇకనైనా కేంద్రాన్ని బదనాం చేయడం పక్కనపెట్టి యూరియా విషయంలో రైతులు పడుతున్న బాధను అర్థం చేసుకుని ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాలని కోరుతున్నా.

# సిటీ అస్తవ్యస్తం

## ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయం

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో నెల రోజులుగా ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్స్‌ను అధికారులు కత్తిరించడంతో ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేలాడే తీగలను తొలగించాలనే ఉద్దేశంతో తీసుకున్న చర్యలు, ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల సచివాలయం వంటి కీలక సంస్థల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యుత్ స్తంభాలపై సుమారు 2 వేల కిలోమీటర్ల పొడవైన ఇంటర్నెట్, కేబుల్ టీవీ, మరియు టెలిఫోన్ కేబుల్స్ ఉన్నాయి. ఈ కేబుల్స్ నగర జీవనానికి అత్యవసరమైనవి. అయితే, వేలాడే తీగలు వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని, ఇటీవల రామాంతాపూర్‌లో జరిగిన ప్రమాదం వంటి సంఘటనలు జరుగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీని పరిష్కారంగా, కోర్టు ఆదేశాలతో అధికారులు కేబుల్స్‌ను తొలగిస్తున్నారు. కానీ, ఈ చర్యలు సమస్యను పరిష్కరించడానికి బదులు, సచివాలయం వంటి కీలక ప్రాంతాల్లో సేవల నిలిచిపోవడానికి దారితీశాయి. వర్క్ ఫ్రం హోం ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హైకోర్టు ఆదేశాలను అమలు చేసే క్రమంలో అధికారులు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. కేబుల్స్‌ను నిర్వహించే ఆపరేటర్లు లేదా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లపై చర్యలు తీసుకోవడానికి బదులు, అధికారులు కేబుల్స్‌ను నేరుగా



కత్తిరించడం ద్వారా ప్రజలకు సేవలను ఆపేస్తున్నారు. ఇది ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తోంది. టీవీ ప్రసారాలు నిలిచిపోవడం, ఫోన్ సేవలు అందుబాటులో లేకపోవడం, మరియు ఆన్‌లైన్ తరగతులకు అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ చర్యలు చిన్న వ్యాపారాలను మూతపడే పరిస్థితికి తీసుకొస్తున్నాయి.ఇంటర్నెట్, టెలికమ్యూనికేషన్ సేవలు నీటి, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాలుగా మారాయి. చట్టప్రకారం, బిల్లులు చెల్లించే ప్రజలకు ఈ సేవలు అందించడం సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత. అయితే, అధికారుల నిర్ణయాలు ఈ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో సుప్రీం కోర్టు కూడా ఇంటర్నెట్ సేవలను అంతరాయం కలిగించడం ప్రజల హక్కుల ఉల్లంఘనగా పరిగణించింది. అయినప్పటికీ, హైదరాబాద్‌లో ఈ సమస్యకు పరిష్కారం కనిపించడం లేదు.ఈ సమస్యకు పరిష్కారంగా, అధికారులు కేబుల్ నిర్వాహకులు, సర్వీస్ ప్రొవైడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. వేలాడే తీగల సమస్యను పరిష్కరించడానికి కేబుల్స్‌ను సరిగ్గా నిర్వహించేలా నిబంధనలు అమలు చేయాలి, కానీ సేవలను నిలిపివేయడం సరైన పరిష్కారం కాదు. సమస్యకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం ద్వారా, ప్రజల ఇబ్బందులను తగ్గించవచ్చు. అలాగే, ఇంటర్నెట్ మరియు కేబుల్ సేవలను పునరుద్ధరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

# సునీతమ్మకే టిక్కెట్

**హైదరాబాద్ :** త్వరలోనే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాబోతుంది. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ సర్కార్ పై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెబుతుంటే? అలాంటి పరిస్థితే లేదంటోంది కాంగ్రెస్. ఇదే టైమ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లను టార్గెట్ చేస్తూ బీజేపీ నేతలు వాయిస్ పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది.అసెంబ్లీ ఎన్నికలో ఇక్కడ్నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ గెలిచారు. అనారోగ్యంతో ఆయన ఇటీవలే మృతి చెందటంతో ఇక్కడ ఉపఎన్నిక రానుంది. దీంతో ఈ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవటం బీఆర్ఎస్ సవాల్ అనే చెప్పొచ్చు. గతంలో కంటోన్మెంట్ లో కూడా సిట్టింగ్ ఎమ్మెల్యే మృతి చెందటంతో ఉపఎన్నిక జరిగింది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారు. అయితే ఇక్కడ మాత్రం...అలా జరగకుండా పక్కాగా అడుగులు వేసే పనిలో పడింది బీఆర్ఎస్ నాయకత్వం.ఈ ఉపఎన్నిక కోసం ఎవర్నీ అభ్యర్థిగా నిలపాలనే విషయంపై బీఆర్ఎస్ బాగానే కసరత్తు చేసింది. పార్టీకి చెందిన పీజేఆర్ కుమారుడైన విష్ణువర్ధన్ రెడ్డితో పాటు రావుల శ్రీధర్ రెడ్డి పేర్లను పరిశీలించింది. అంతేకాకుండా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పేరును కూడా పరిశీలించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇవన్నీ కాకుండా...మాగంటి గోపినాథ్ భార్య సునీతకే టికెట్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది.తాజాగా తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్... మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు అండగా పార్టీ ఉంటుందన్నారు. ఆపదలో ఉన్నప్పుడు గోపీనాథ్ కుటుంబం నియోజకవర్గ ప్రజలను ఆదుకున్నదని... ఇప్పుడు ఆపదలో ఉన్న ఆయన కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉందంటూ చెప్పుకొచ్చారు. కేటీఆర్ వ్యాఖ్యలతో దాదాపుగా ఆమెకే టికెట్ ఖరారైనట్లు తెలుస్తోంది. అయితే అధికారికంగా త్వరలోనే పేరును ప్రకటించే అవకాశం ఉంది.ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్? శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా? సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్?కు 64,212 ఓట్లు దక్కిన సంగతి తెలిసిందే.మరోవైపు ఎన్నికల సంఘం తాజాగా విడుదల చేసిన ముసాయిదా జాబితా ప్రకారం? జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,04,288 మంది పురుషులు కాగా?. 1,88,356 మంది మహిళలు ఉన్నారు. ఈ ముసాయి జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు ఉంటే సెప్టెంబర్ 17 వరకు అప్లికేషన్లు ఇవ్వొచ్చని సూచించింది.ఇక మార్పులు చేర్పులు మాత్రమే కాకుండా? కొత్తగా ఓటు నమోదు కూడా చేసుకునే వీలు ఉందని ఈసీ తెలిపింది. వచ్చిన అభ్యంతరాలను సెప్టెంబర్ 29వ తేదీ వరకు పరిశీలిస్తారు. సెప్టెంబర్ 30వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. ఉపఎన్నిక కోసం 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.

## టెండర్స్ పిలవండి..

-మొదటిపేజీ తరువాయి

సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు..

## కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ మార్కెట్




రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో 13 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడానికి ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల ఫీజుల కోసం లేని డబ్బులు, కమిషన్లు, కాంట్రాక్టులకు మాత్రం ఎక్కడి నుంచి వస్తున్నాయో ప్రభుత్వం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ స్థాయి బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులను చెల్లించామన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు గత కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన మూడు వేల కోట్ల రూపాయలను కూడా చెల్లించామన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం డబ్బులు లేవన్న సాకుతో పెండింగ్ బకాయిలను ఇవ్వడం లేదని విమర్శించారు. డబ్బులన్నీ ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలకే ఖర్చు అవుతున్నాయి, రీ యింబర్స్ మెంట్ కు ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పడం సిగ్గుచేటు అన్నారు.. కాలేజీల బంద్‌ను ఆపి వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న యూరియా కొరత, సంక్షోభానికి కాంగ్రెస్ పార్టీనే ప్రధాన కారణమన్నారు కేటీఆర్. రైతుల కోసం కేటాయించిన యూరియాను కాంగ్రెస్ నాయకులే బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే గన్‌మ్యాన్ ఒక లారీ లోడ్ యూరియాను ఎత్తుకుపోవడం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల దోపిడికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఒక గన్ మ్యాన్ లారీ లోడ్ యూరియా ఎత్తుకుపోతే ఇక కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఎంత దోచుకుంటున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గత ముఖ్యమంత్రులైన ఎన్టీఆర్,చంద్రబాబు, వైఎస్ఆర్, రోశయ్యలు ప్రవేశపెట్టిన కొన్ని పథకాలను కేసీఆర్ కొనసాగించారని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే కేసీఆర్ పేరు ఉందన్న ఏకైక కారణంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాలు అన్నింటినీ ఆపేశారని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ నాయకులు అందినకాడికి దోచుకుతింటున్నారని మండిపడ్డారు. అప్పులు చేయకుండా ఆదాయం పెంచి పాలన చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పుకున్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చిన 24 నెలల్లో ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోయారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి నిర్వాకంతో ఊర్లలో అత్తా, కోడళ్ల మధ్య కొత్త పంచాయతీలు మొదలైనయన్నారు. హైదరాబాద్‌లో పట్టపగలే దోపిడీలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలపై ప్రేమ ఉంటే వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు మంత్రులు పోవాలి కాని ఉప ఎన్నికల ప్రచారంలో తిరగొద్దన్నారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలంగాణలోని ప్రతీ ఒక్కరు కోరుకుంటున్నారన్న కేటీఆర్, గులాబీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోనే మొదలవ్వాలన్నారు. తెలంగాణ దివాలా తీసింది, ఎయిడ్స్ పేషెంట్, క్యాన్సర్ పేషెంట్ అంటూ రేవంత్ రెడ్డి రాష్ట్రం పరువు తీస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు.చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే ఉన్న మాగంటి గోపీనాథ్ సేవలను గుర్తు చేసుకున్న కేటీఆర్, తామంతా కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పీజేఆర్, కేసీఆర్ పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తమ ఇంటిని కూల్చివేసేందుకు పర్మిషన్ ఇచ్చినట్టే అన్న విషయాన్ని ప్రజలకు తెలియచేయాలని కార్యకర్తలకు సూచించారు. జీవో నెంబర్ 58, 59 కింద లక్ష మందికి కేసీఆర్ పట్టాలిచ్చారని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేల మంది ఇళ్లను కూలగొట్టిందని కేటీఆర్ ఆరోపించారు.ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా మోసం చేసినందుకు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గోస పెడుతున్నందుకు, హైదరాబాద్‌ను ఆగం చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి జూబ్లిహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ లో ఘన విజయం సాధించి మాగంటి గోపినాథ్ కు నివాళి అర్పించాలని కోరారు.

## నవంబర్‌లో లోకల్ ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి




నిర్ణయించిన సెప్టెంబర్ 30 గడువును పొడిగించాలని కోరుతూ ప్రభుత్వం వచ్చే వారం హైకోర్టును ఆశ్రయించడానికి ప్రయత్నాలు చేస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల మీద కూడా క్లారిటీ రావాల్సి ఉంది.ఈ అంశంపై ఇటీవల అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం కోసం వేచి ఉన్నాయి. కోటా అంశంపై స్పష్టత వచ్చే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం కష్టమే. సెప్టెంబర్ చివరి నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని జూన్‌లో ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అయితే సెప్టెంబర్ నెల దాదాపు సగం వరకు వచ్చింది. దీంతో ప్రభుత్వం అధికారికంగా మరింత సమయం కోరాలని నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో జాప్యం అనివార్యమన్నట్టుగా చెప్పారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ కోటాను అమలు చేయడానికి కాంగ్రెస్ దృఢంగా కట్టుబడి ఉందని మరోసారి చెప్పారు. రిజర్వేషన్ల సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వం ఎన్నికలను కొనసాగించదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకత్వం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ప్రాధాన్యత ఇస్తోందని పార్టీ అంతర్గత వర్గాలు చెబుతున్నాయి. అక్టోబర్ ప్రారంభంలో భారత ఎన్నికల సంఘం బీహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌తో పాటు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందనే అభిప్రాయం ఉంది.అక్టోబర్ 2న దసరా తర్వాత వెంటనే జూబ్లీహిల్స్‌లో తన ప్రచారాన్ని ముమ్మరం చేయాలని పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసింది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించడానికి అన్ని వనరులను ఉపయోగించాలని కాంగ్రెస్ అనుకుంటోంది. బీఆర్ఎస్ నుంచి కైవసం చేసుకున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలాగా విజయాన్ని పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించి బీఆర్ఎస్ నుంచి సీటును కైవసం చేసుకోవడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బలంగా ఎన్నికలకు వెళ్లొచ్చని హస్తం పార్టీ భావిస్తోంది. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో ప్రభావం పడుతుందని ప్లాన్ వేస్తోంది.



## డైలామాకు చెక్.. సుధీర్ బాబు జటాధర థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

సక్సెస్, ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న యాక్టర్లలో ఒకడు సుధీర్ బాబు ఈ టాలెంటెడ్ యాక్టర్ ఈ సారి రూటు మార్చి సరికొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. సుధీర్ బాబు నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ తెలుగు, హిందీ బైలింగ్యువల్ సినిమాగా వస్తోంది. కాగా మేకర్స్ ఎన్నో రోజులుగా విడుదలపై నెలకొన్న డైలామాకు తెరదించారు. ఈ మూవీని నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ కూడా త్వరలో మొదలు కానున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్‌ను మేకర్స్ ఇప్పటికే విడుదల చేయగా.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషిస్తోంది. సుధీర్ బాబు నటించిన హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయని తెలిసిందే. దీంతో తన ఆశలన్నీ జటాధర సినిమాపైనే పెట్టుకున్నాడు. మరి ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ సుధీర్‌బాబుకు ఎంతలా కలిసొస్తుందో చూడాలి.



## దుల్కర్ సల్మాన్ DQ 41లో బాహుబలి స్టార్.. ఇంతకీ పాత్ర ఏంటో మరి..?



మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ఇటీవలే కొత్త తెలుగు సినిమాను ప్రకటించాడని తెలిసిందే. DQ41 (వర్కింగ్ టైటిల్)తో వస్తోన్న ఈ సినిమాను టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ ఎస్‌ఎల్‌వీ సినిమాస్ తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో పొడుగుకాళ్ల సుందరి పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇటీవలే ప్రకటించారు మేకర్స్. కాగా మేకర్స్ ఇప్పుడు మరో క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. బాహుబలి స్టార్ రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. రమ్యకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ విషయాన్ని ప్రకటించారు. బాహుబలి ఫ్రాంచైజీలో శివగామి లాంటి పవర్ ఫుల్ రోల్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది రమ్యకృష్ణ. ఇంతకీ రమ్యకృష్ణ ఈ ప్రాజెక్టులో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీతో రవి నేలకుడిటి డైరెక్టర్‌గా పరిచయమవుతున్నాడు. ప్రస్తుతం DQ41 షూటింగ్ దశలో ఉంది. ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్ ఇటీవలే విడుదలైన లోక చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. కాగా ఈ బ్యానర్‌లో ప్రస్తుతం నాని నటిస్తోన్న ది ప్యారడైస్ కూడా ఉంది.

## రామ్ చరణ్ పెద్ది సినిమాపై క్రేజీ అప్‌డేట్.. దసరాకి మెగా ట్రీట్ ప్లాన్ చేస్తున్న మేకర్స్

'గేమ్ ఛేంజర్' సినిమాతో ఈ ఏడాది పెద్దగా ఆకట్టుకోలేని రామ్‌చరణ్ ఇప్పుడు తన నెక్ట్స్ సినిమాతో మళ్ళీ మాస్‌ను ఉర్రూతలూగించేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం చరణ్ 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇది ఒక విలేజ్ స్పోర్ట్స్ రివెంజ్ డ్రామాగా రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు.ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది.రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇక కర్ణాటకలోని మైసూరు ప్రాంతంలో వెయ్యి మందికి పైగా డ్యాన్సర్లతో షూట్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో తెరకెక్కిన ఈ పాట సినిమాకే హైలైట్ కానుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026, మార్చి 27న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయాలని టీమ్ ప్లాన్ చేసింది. కాగా, దసరా పండుగ సందర్భంగా 'పెద్ది' నుంచి ఓ మ్యూజికల్ సింగిల్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే రామ్‌చరణ్ ఆ పాటను విన్నట్టు, అది అద్భుతంగా ఉందని మెచ్చుకున్నట్టు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తుండగా, సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్ పనిచేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా రామ్‌చరణ్ క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. కొంతమంది అంతర్జాతీయ క్రికెటర్లు కూడా దానిని రీ-క్రియేట్ చేయడంతో, సినిమా పట్ల ఆసక్తి మరింత పెరిగింది. మరోవైపు దసరా సీజన్‌లో మెగాస్టార్ చిరంజీవి తన కొత్త సినిమా షూటింగ్ ప్రారంభించనున్నట్టు సమాచారం. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం 'వాల్తేరు వీరయ్య' తరువాత వారి రెండో కాంబో కావడం విశేషం. దీంతో దసరాకి తండ్రి, కొడుకులిద్దరూ మెగా ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్ ఇవ్వనున్నట్టు గాసిప్ ఫిలింనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. రామ్‌చరణ్ అభిమానులు 'గేమ్ ఛేంజర్' ఫ్లాప్ తరువాత ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకున్నారు. సుకుమార్ శిష్యుడు డైరెక్ట్ చేస్తుండటం, కథలో విలేజ్ బ్యాక్‌డ్రాప్, క్రికెట్, రివెంజ్ అంశాలు ఉండటంతో పాటు, ఏఆర్ రెహమాన్ సంగీతం మేజర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి.

# షేక్‌హ్యాండ్ ఇవ్వని టీమిండియా క్రికెటర్లు.. నిరసన వ్యక్తం చేసిన పాకిస్థాన్

స్పోర్ట్స్

**దుబాయ్ :** ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఏడు వికెట్ల తేడాతో సునాయాస విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే పెహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ ఘటన తర్వాత రెండు దాయాది దేశాలు తలపడ్డాయి. ఈ నేపథ్యంలో భారత క్రికెటర్లు .. పాకిస్థాన్ క్రికెటర్లతో కరచాలనం చేసేందుకు నిరాసక్తత ప్రదర్శించారు. దీన్ని పాకిస్థాన్ జట్టు ఖండించింది. ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ ముందు తన నిరసన వ్యక్తం చేసింది. ఆదివారం రాత్రి ఆలస్యంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దీనిపై ప్రకటన రిలీజ్ చేసింది. టీమిండియా చర్యలు క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఉన ్నట్లు పీసీబీ ఆ స్టేట్మెంట్‌లో చెప్పింది. ఆదివారం దుబాయ్‌లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. భారత్, పాక్ కెప్టెన్లు టాస్ సమయంలో షేక్‌హ్యాండ్ ఇచ్చుకోలేదు. సూర్యకుమార్ యాదవ్, సల్మాన్ ఆఘాలు.. క రచాలనం చేయకుండానే టాస్‌లో పాల్గొని వెళ్లిపోయారు. ఇక మ్యాచ్ ముగిసిన తర్వాత టీమిండియా క్రికెటర్లు సైలెంట్‌గా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిపోయారు. టార్గెట్ 128 చేసే క్రమంలో భారీ సిక్సర్‌తో సూర్య ఇన్నింగ్స్ ముగించేశాడు. మ్యాచ్ గెలిచిన తర్వాత సాధారణంగా ప్రత్యర్థి జట్ల ప్లేయర్లకు షేక్‌హ్యాండ్ ఇస్తారు. కానీ సూర్య, దూబేలు.. పాక్ క్రికెటర్లకు షేక్‌హ్యాండ్ ఇవ్వకుండానే వెళ్లిపోయారు. గెలిచిన, ఓడిన జట్ల ప్లేయర్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకోలేదు.



భారత క్రికెటర్లు ప్రవర్తించిన తీరు పట్ల పాకిస్థాన్ టీమ్ మేనేజర్ నవీద్ చీమా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అని ఆయన అన్నారు. నిరసనలో భాగంగా తమ కెప్టెన్ను పోస్టు మ్యాచ్ సెర్మనీకి పంపలేదని ఆయన స్టేట్మెంట్‌లో తెలిపారు. పాకిస్థాన్ క్రికెటర్లకు షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడం పట్ల మ్యాచ్ తర్వాత సూర్యకుమార్ స్పందించారు. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు సంఘీభావం తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## 'అలా ఎక్కడా రాసి లేదు'.. షేక్‌హ్యాండ్‌పై పాక్‌కు బీసీసీఐ స్ట్రాంగ్ కౌంటర్

ఆసియాకప్-2025లో ఆదివారం పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో టీమిండియా విజయభేరి మ్రోగించింది. అయితే ఈ మ్యాచ్ టాస్ సందర్భంగా గానీ, ఆట ముగిశాక కానీ భారత జట్టు ఆటగాళ్లు పాకిస్తాన్ ప్లేయర్లతో కరచాలనం చేసేందుకు ఇష్టపడలేదు. ఎటువంటి కరచాలనాలు, పలకరింపులు లేకుండా తమ పని తాము చేసుకుని మైదానం వీడారు.పెహల్గమ్ ఉగ్రదాడికి నిరసనగా ఇండియన్ టీమ్ మెనెజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. ఒకవేళ సూపర్-4లో మరోసారి పాక్‌తో తలపడితే సూర్య అండ్ కో ఇదే పద్ధతిని కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ది ఎకనామిక్ టైమ్స్ ప్రకారం.. బీసీసీఐ నుంచి అనుమతి లభించిన తర్వాతే పాక్ ఆటగాళ్లతో హ్యాండ్ షేక్‌చేయకూడదనే నిర్ణయాన్ని టీమిండియా తీసుకుందంట. అయితే భారత ఆటగాళ్లు తమతో కరచాలనం చేయకపోవడంపై పాకిస్తాన్ టీమ్ అసహనం వ్యక్తం చేసింది.



ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని, భారత జట్టు తీరుపై ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేసేందుకు పాకిస్తాన్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పాకిస్తాన్‌కు బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు గట్టి కౌంటరిచ్చారు. పాక్ ఫిర్యాదు చేసిన అది చెల్లదు అని ఆయన తెలిపారు. "మీకు ఏదైనా సందేహం ఉంటే ఒక్కసారి రూల్ బుక్‌ను చదవండి. అందులో ఎక్కడ కూడా ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లకు కరచాలనం ఇవ్వాలని ప్రత్యేకంగా ఏమీలేదు. అది కేవలం మర్యాదపూర్వకమైన సంజ్ఞ మాత్రమే. షేక్ హ్యాండ్స్ ఇవ్వాలా లేదా అన్నది వారి సొంత నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. అంతే తప్ప ప్రత్యేకంగా చట్టం ఏమీ లేదు. కాబట్టి ఇండియన్ క్రికెట్ టీమ్ ప్రత్యర్థి జట్టుతో కరచాలనం చేయకపోయిన అదేమి పెద్ద నేరం కాదు" అని సదరు అధికారి పీటీఐతో పేర్కొన్నారు.

## అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన సౌరవ్ గంగూలీ



భారత మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ బాస్ సౌరవ్ గంగూలీ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికయ్యారు. 2015%-%2019 మధ్యకాలంలో తొలిసారి ఈ పదవిని నిర్వహించిన ఆయన.. ఇప్పుడు రెండోసారి క్యాబ్ బాస్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. తన అన్న స్నేహాశిష్ గంగూలీ స్థానాన్ని సౌరవ్ భర్తీ చేయనున్నారు. గంగూలీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ పదవి కొసం ఇతరులెవ్వరూ నామినేషన్లు వెయ్యలేదు. ఇతరులెవ్వరైనా నామినేషన్లు వేసి ఉంటే అధ్యక్ష ఎన్నిక సెప్టెంబర్ 22న జరిగేది. గంగూలీ ప్యానెల్‌లో నితీష్ రంజన్ దత్తా ఉపాధ్యక్షుడిగా, బబ్లు కోలే కార్యదర్శిగా, మదన్‌మోహన్ ఘోష్ సహాయ కార్యదర్శిగా, సంజయ్ దాస్ ట్రెజరర్‌గా ఉంటారు. రెండో సారి క్యాబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత గంగూలీ మాట్లాడుతూ ఇలా అన్నాడు. చాలా ఆనందంగా ఉంది. మరోసారి క్యాబ్ కుటుంబంలో భాగమైనందుకు సంతోషంగా ఉంది. క్యాబ్ ఓ కుటుంబం లాంటిది. ఇక్కడ ఎలాంటి ప్రతిబంధకాలు లేవు.

త్వరలో ఈడెన్ గార్డెన్స్‌లో జరగబోయే ఇండియా-సౌతాఫ్రికా టెస్ట్ మ్యాచ్‌పై దృష్టి పెడతాను. అలాగే టీ20 వరల్డ్‌కప్, బెంగాల్ ప్రో టీ20 లీగ్‌ను విజయవంతం చేసేందుకు కృషి చేస్తాను. మిగతా సభ్యుల సహకారంతో బెంగాల్ క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్తాను. ఇదిలా ఉంటే, గంగూలీ బీసీసీఐ అధ్యక్షుడిగా కూడా మరోసారి ఎన్నికవుతారని టాక్ నడుస్తుంది. క్యాబ్ గంగూలీని తమ ప్రతినిధిగా ఏజీఎంకు నామినేట్ చేయడంతో ఈ ప్రచారం మొదలైంది. ఏజీఎంకు నామినేట్ కావడం వల్ల గంగూలీ బీసీసీఐ అధ్యక్ష రేసులో ఉంటాడు. గంగూలీ 2019-2022 మధ్యలో బీసీసీఐ బాస్‌గా వ్యవహరించాడు. తాజా మాజీ అధ్యక్షుడు రోజర్ బిన్నీ దిగిపోవడంతో సెప్టెంబర్ 28న ఎన్నిక జరుగనుంది. ఈ పదవికి సెప్టెంబర్ 20, 21 తేదీల్లో నామినేషన్లు వేస్తారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.